RNI No :TELTEL2022/83073

# వేద న్యూస్

దినపత్రిక

వరంగల్ | శనివారం | పేజీలు : 6
సంపుటి : 3, సంచిక : 309 | నవంబర్ 15, 2025 | వెల : రూ.3-00



ఎర్రచందనం అక్రమ రవాణాపై అప్పినపల్లి గ్రామస్తుల ధైర్యవంతమైన పోరాటం

3లో..

# ఆపరేషన్ అరణ్య

- పవన్ కల్యాణ్ సంచలన ట్వీట్
- శేషాచలం తూర్పు కనుమల్లో ఎర్రచందనం దోపిడీపై కఠిన చర్యలకు సంకేతాలు
- అడవికి, ప్రకృతికి జరిగిన ద్రోహం నన్ను కలిచివేసింది : ఉప ముఖ్యమంత్రి







**వేద న్యూస్, డెస్క్:**

జనసేన అధినేత, ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ చేసిన తాజా ట్వీట్ రాజకీయ వర్గాల్లో తీవ్ర చర్చనీయాంశమైంది. 'ఆపరేషన్ అరణ్య' అనే హ్యాష్‌ట్యాగ్‌తో చేసిన ఈ పోస్ట్, రాష్ట్ర ప్రభుత్వం ఎర్రచందనం స్మగ్లింగ్‌పై బలమైన చర్యలకు సిద్ధమవుతోందనే సంకేతాలు ఇస్తోంది. శేషాచలం అటవీ ప్రాంతాలు, తూర్పు కనుమల్లో గత కొన్నేళ్లుగా జరిగిన భారీ స్థాయి దోపిడీపై పవన్ చేసిన వ్యాఖ్యలు కొత్త దిశగా దృష్టిని మళ్లిస్తున్నాయి. తాను ఇటీవల చదివిన "ది వైల్డ్ ఈస్ట్" పుస్తకంలోని వివరాలు తనను తీవ్రంగా కుదిపేశాయని పవన్ కల్యాణ్ తెలిపారు.

**– సహజ సంపద దోపిడీ**

శేషాచలం, తూర్పు కనుమల్లో సహజ సంపదను ఎలా దోచుకున్నారు. అది కూడా వ్యవస్థ కళ్లెదుటే ఎలా జరిగింది. పుస్తకం చదువుతున్నంతసేపు ఆశ్చర్యానికి గురయ్యాను" అని ఆయన పేర్కొన్నారు. రాజకీయం ముసుగులో కొందరు నేతలు మాఫియా డాన్లా వ్యవహరించినట్లు పుస్తకం స్పష్టంగా చూపిస్తుందని అన్నారు. పుస్తకంలోని ఒక పాత్రను ప్రస్తావిస్తూ పవన్, "ఓ చిన్న కాంట్రాక్టర్ అధికార దాహంతో ఎలా పెద్ద ఎర్రచందనం మాఫియా అధినేతగా మారాడో రచయిత అద్భుతంగా చిత్రించారు. అక్కడ కేవలం నేరమే కాదు అడవులకు, నేలకు, ప్రజలకు జరిగిన ద్రోహాన్ని మనసులో అనుభూతి చెందగలం" అని ట్వీట్‌లో పేర్కొన్నారు.

**– త్వరలో స్పెషల్ డ్రైవ్**

రాష్ట్రంలో గత ప్రభుత్వ హయాంలో ఎర్రచందనం స్మగ్లింగ్ మితిమీరి పెరిగిందన్న ఆరోపణల నేపథ్యంలో, పవన్ కల్యాణ్ ఈ వ్యాఖ్యలు కూటమి ప్రభుత్వం త్వరలోనే స్పెషల్ డ్రైవ్ ప్రారంభించే సూచనగా పరిగణించబడుతున్నాయి. అటవీ, పర్యావరణ శాఖ బాధ్యతలను నిర్వహిస్తున్న పవన్ ఇటీవలే "అటవీ భూములపై ఎటువంటి అక్రమాలు జరగనివ్వం" అని ప్రకటించిన సంగతి తెలిసిందే. పవన్ చేసిన ఈ ట్వీట్ అడవులు, సహజ వనరుల పరిరక్షణపై ప్రభుత్వం మరింత దృఢమైన వైఖరి తీసుకోబోతోందని స్పష్టంగా తెలియజేస్తోంది.

## సంక్షేమమే కాంగ్రెస్‌కు భారీ మెజార్టీ తెచ్చింది

**– రాబోయే జీహెచ్ఎంసీ, స్థానిక ఎన్నికల్లో కూడా కాంగ్రెస్ వవేవ్ ఉంటుంది : మంత్రి కొండా సురేఖ**



**వేద న్యూస్, హైదరాబాద్:**

జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక ఫలితాలపై రాష్ట్ర మంత్రి కొండా సురేఖ కీలక వ్యాఖ్యలు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలే బీసీ వర్గాల యువ నాయకుడు నవీన్ యాదవ్‌కు ఘనవిజయాన్ని అందించాయని ఆమె తెలిపారు. బీఆర్ఎస్, బీజేపీ కలిసి చేసిన రాజకీయ కుట్రలు పూర్తిగా విఫలమయ్యాయని తీవ్రంగా విమర్శించారు. జూబ్లీహిల్స్ ప్రజలు అభివృద్ధి–సంక్షేమాలను ఆధారంగా పెట్టుకుని స్పష్టమైన తీర్పు ఇచ్చారని పేర్కొన్నారు. జూబ్లీహిల్స్ ఫలితంతో బీఆర్ఎస్ రాష్ట్రంలో ప్రాధాన్యం కోల్పోయిందని సురేఖ వ్యాఖ్యానించారు. ఇప్పటికే పార్లమెంట్ ఎన్నికల్లో ఒక్క సీటు కూడా రానివ్వని ప్రజలు, ఈ ఉప ఎన్నికలో కూడా అదే సంకేతాన్ని స్పష్టంగా పంపారని ఆమె అన్నారు. షేక్‌పేట్–యూసుఫ్‌గూడలో కాంగ్రెస్‌కు వచ్చిన మెజార్టీ ఎంతో హర్షణీయమని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజల నమ్మకం రోజురోజుకూ బలపడుతోంది అని ఆమె అభిప్రాయపడ్డారు. నవీన్ యాదవ్‌ను గెలిపించేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ గౌడ్, మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, చైర్మన్లు, ప్రతి కాంగ్రెస్ కార్యకర్త రాత్రింబవళ్లు కష్టపడ్డారని ఆమె ప్రశంసించారు. ముఖ్యంగా బూత్ స్థాయి నుంచి ఉన్నతస్థాయి వరకు అన్ని శ్రేణుల సమన్వయమే ఈ భారీ మెజార్టీకి ప్రధాన కారణమని సురేఖ పేర్కొన్నారు. సీఎం రేవంత్ రెడ్డి, టీపీసీసీ చీఫ్ మహేష్ గౌడ్‌లకు ఆమె ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ విజయంతో రాబోయే జీహెచ్ఎంసీ మరియు స్థానిక సంస్థల ఎన్నికల్లో కూడా

మిగతా 3వ పేజీలో..



## ఉప ఎన్నికలో కాంగ్రెస్ ఘన విజయం

- నవీన్ యాదవ్ ఏకపక్ష ఆధిపత్యంతో రాజకీయ హవా మార్చిన రోజు
- 24,729 ఓట్ల భారీ మెజార్టీతో స్పష్టమైన ప్రజా తీర్పు
- తొలి రౌండ్ నుంచే కాంగ్రెస్ ఆధిపత్యం లెక్కింపు అంతా ఉత్కంఠ రహితం
- రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి బలమిచ్చిన కీలక విజయం

**వేద న్యూస్, హైదరాబాద్ :**

జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో కాంగ్రెస్ పార్టీ చరిత్రాత్మక విజయాన్ని సాధించింది. ముఖ్యంగా హైటెక్ సిటీ అంచుల్లో ఉన్న ఈ ప్రతిష్ఠాత్మక నియోజకవర్గం, గత ఎన్నో సంవత్సరాలుగా రాజకీయంగా క్లిష్టమైనదిగా భావించబడుతుంది. అయితే ఈసారి కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్, బీఆర్ఎస్ అభ్యర్థి మాగంటి సునీతపై 24,729 ఓట్ల భారీ మెజార్టీతో గెలుపొందుతూ రాజకీయ సమీకరణాలన్నింటినీ మార్చేశారు. ప్రజలు స్పష్టంగా కాంగ్రెస్ వైపు మొగ్గు చూపారని ఈ ఫలితాలు సూచిస్తున్నాయి. ఓట్ల లెక్కింపు ప్రారంభమైన తొలి రౌండ్ నుంచే కాంగ్రెస్ ఆధిపత్యం ఖచ్చితంగా కనిపించింది. ప్రతి రౌండ్‌లో మెజార్టీ పెరుగుతుండగా, బీఆర్ఎస్ అభ్యర్థి ఏ దశలోనూ పోటీ ఇవ్వలేకపోయారు. అధికారిక ఈసీ ప్రకటనలో వెల్లడించిన వివరాల ప్రకారం, నవీన్ యాదవ్‌కు 98,988 ఓట్లు రావడం, మాగంటి సునీత 74,259 ఓట్లతో రెండో స్థానంలో నిలవడం జూబ్లీహిల్స్ ప్రజల స్పష్టమైన రాజకీయ నిర్ణయాన్ని తెలియజేస్తోంది. ఇదే సమయంలో బీజేపీ అభ్యర్థి దీపక్ రెడ్డి 17,061 ఓట్లకు పరిమితమవ్వడం, జూబ్లీహిల్స్‌లో ప్రధాన పోరు కాంగ్రెస్–బీఆర్ఎస్ మధ్యే జరిగిందని చూపి స్తోంది. ఈ ఉప ఎన్నికకు ప్రస్తుత రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి ఉన్న ప్రాధాన్యత ఎంతో ఎక్కువ. అధికారంలోకి వచ్చిన తర్వాత నిర్వహించిన మొదటి ప్రధాన ఉప ఎన్నిక కావడంతో, కాంగ్రెస్ ఈ పోరును ప్రతిష్ఠాత్మకంగా తీసుకుంది. అభివృద్ధి, సంక్షేమం, యువతకు ఉద్యోగాలు, ఉచిత సన్న బియ్యం, రైతు భరోసా, ఉచిత విద్యుత్ వంటి ప్రభుత్వ పథకాలను ఇంటింటికీ చేర్చే ప్రచారం స్పష్టంగా ఫలితాలను ఇచ్చిందని నేతలు వ్యాఖ్యానిస్తున్నారు. బీఆర్ఎస్, బీజేపీ కలిసి కాంగ్రెస్‌ను ఎదుర్కోలేదనే అభిప్రాయం కూడా కాంగ్రెస్ గడపగడపకు చేరింది. ఈ ఎన్నికలో ప్రజలు పాలన స్థిరత్వానికి, అభివృద్ధి కొనసాగింపుకు ఓటు వేశారని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. ఫలితాలు అధికారికంగా వెలువడగానే, జూబ్లీహిల్స్ నుండి పార్టీ ప్రధాన

మిగతా 3వ పేజీలో..

# న'విన్' సారథి 'పొన్నం'

- జూబ్లీహిల్స్‌లో ఎగిరిన మూడు రంగుల జెండా
- హైదరాబాద్ ఇన్‌చార్జి మంత్రిగా ప్రభాకర్ కీలక పాత్ర
- బైపోల్ గెలుపుతో కాంగ్రెస్ శ్రేణుల్లో నూతనోత్తేజం
- గ్రేటర్ హైదరాబాద్‌లో పట్టు బిగించిన సీఎం రేవంత్
- కాంగ్రెస్ రాష్ట్ర, జాతీయ స్థాయి అగ్రనాయకత్వంలో పెరిగిన పొన్నం పలుకుబడి!



**వేద న్యూస్, హైదరాబాద్ బ్యూరో:**

2023 అసెంబ్లీ ఎన్నికలలో తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చింది. కానీ, గ్రామీణ ప్రాంతంలో ఉన్నంతగా బలంగా మూడు రంగుల జెండా రాష్ట్ర రాజధాని హైదరాబాద్ నగరంలో అంతగా లేదు. కానీ, జూబ్లీహిల్స్ గెలుపుతో మూడు రంగుల జెండా పార్టీ బలోపేతానికి అడుగులు బలంగా పడ్డాయి. కాంగ్రెస్ పార్టీతో నగర అభివృద్ధి ముందుకెళ్తుందనే సంకేతాలు జూబ్లీహిల్స్ ఓటర్లు బలంగా పంపారు. దీంతో రాబోయే జీహెచ్ఎంసీ ఇతర ఎన్నికల్లోనూ కాంగ్రెస్ జెండా రెపరెపలాడే అవకాశాలుంటాయని రాజకీయ పరిశీలకులు విశ్లేషిస్తున్నారు.

**– కాంగ్రెస్ గెలుపునకు పొన్నం విశేష కృషి**

జూబ్లీహిల్స్ ఎమ్మెల్యేగా నవీన్ యాదవ్ గెలుపులో హైదరాబాద్ జిల్లా ఇన్‌చార్జి మంత్రి పొన్నం ప్రభాకర్ కీలక పాత్ర పోషించారని చెప్పడంలో ఎలాంటి అతిశయోక్తి లేదు. ఇన్‌చార్జి మినిస్టర్‌గా నిత్యం హైదరాబాద్ అభివృద్ధి విషయమై ఫోకస్ చేస్తూనే.. జూబ్లీహిల్స్ బై పోల్ లో కాంగ్రెస్ గెలుపునకు పొన్నం ప్రభాకర్ విశేష కృషి చేశారు. నిత్యం కాంగ్రెస్ లీడర్లు, శ్రేణులతో సమన్వయం చేసుకుంటూ.. అన్ని వర్గాల ప్రజలను కలుస్తూ.. నవీన్ యాదవ్ గెలుపులో కీలక భూమిక పోషించారు. జూబ్లీహిల్స్ అసెంబ్లీ సెగ్మెంట్ పరిధిలో ప్రతీ డివిజన్‌లో అభివృద్ధి పనుల విషయంలో హామీలతో పాటు, సంక్షేమానికి హామీలిస్తూ.. పొన్నం ముందుకు సాగారు. జూబ్లీ హిల్స్ గల్లీ గల్లీ తిరుగుతూ.. ప్రజల్లోకి ప్రచారం సమయంలో పొన్నం చొచ్చుకెళ్లారు. ఈ క్రమంలోనే ఊహించిన విధంగానే గెలుపు జెండా ఎగరేశారు. జూబ్లీహిల్స్ గెలుపుపై మొదటి నుంచి మంత్రి పొన్నం ప్రభాకర్ ధీమా వ్యక్తం చేయగా, అది ఇప్పుడు నిజం కావడంతో మంత్రి పొన్నం అనుచరులు, అనుయాయులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. మంత్రి పొన్నం సీన్‌లోకి ఎంటరయితే..సక్సెస్ గ్యారంటీ అని కామెంట్స్ చేస్తున్నారు.

**– సీఎం నమ్మకాన్ని నిలబెట్టిన పొన్నం!**

హైదరాబాద్ జిల్లా ఇన్ చార్జి మంత్రి గా పొన్నం ప్రభాకర్ తన పని తీరుతో సీఎం రేవంత్ నమ్మకాన్ని నిలబెట్టుకున్నారని చేతల్లో నిరూపితమవుతున్నది. ఇప్పటికే మంత్రి పొన్నం ప్రభాకర్‌కు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర, జాతీయ స్థాయి అగ్రనేతలతో విశేష సత్సంబంధాలుండగా, జూబ్లీ హిల్స్ లో కాంగ్రెస్ 'హిట్' కావడంతో.. పొన్నం పలుకుబడి మరింతగా పెరుగుతుందనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. మొత్తంగా పొన్నం స్థానం కాంగ్రెస్ పార్టీలో సీఎం రేవంత్ కేబినెట్ మరింత 'పదిలం'గా ఉంటుందనే టాక్. ఇప్పటికే సీఎం రేవంత్‌కు అత్యంత సన్నిహితుడిగా, ప్రభుత్వంలో దాదాపుగా డిప్యూటీ సీఎం తర్వాత నంబర్2 గా పొన్నం ప్రభాకర్.. దూసుకెళ్తున్నా రనే చర్చ సైతం పార్టీ వర్గాల్లో జరుగుతున్నది. ఈ క్రమంలోనే జూబ్లీహిల్స్‌లో న'విన్' గెలుపు.. మంత్రి స్థానాన్ని మరింత పదిలపరుస్తుందనే వాదన ఉంది. గ్రేటర్ హైదరాబాద్‌లో కాంగ్రెస్ పార్టీకి కంటోన్మెంట్‌తో పాటు మరో సీటుగా జూబ్లీహిల్స్ ..కాంగ్రెస్ ఖాతాలో పడగా, భవిష్యత్‌లో పార్టీ మరింత ముందుకు సాగి రాబోయే ఇతర ఎన్నికల్లో గెలుపునకు అడుగులు పడేలా.. పరిస్థితులుండొచ్చని రాజకీయ పరిశీలకులు విశ్లేషిస్తున్నారు.

## ఘనంగా బాలల దినోత్సవ వేడుకలు



**వేద న్యూస్,ఇల్లంతకుంట:**

రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండల కేంద్రంలోని వాణీ నికేతన్ హై స్కూల్లో బాలల దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. భారతదేశ తొలి ప్రధానమంత్రి స్వర్గీయ జవహర్ లాల్ నెహ్రూ జయ ంతి సందర్భంగా శుక్రవారం పాఠశాల ఆవరణలో నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. పాఠశాలలో స్వయం పరిపాలన దినోత్సవం సంద ర్భంగా విద్యార్థులు ఉపాధ్యాయులుగా మారి పాఠ్యాంశాలను బోధిం చారు. నేటి బాలలే భావి భారత పౌరు లను ఉపాధ్యాయుల పేర్కొ న్నారు. దేశ భవిష్యత్ తరగతి గదులలోనే రూపొం దుతుందన్నారు. కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ తూము కుంట్ల శ్రీనివాస్ రెడ్డి, ప్రిన్సిపాల్ శ్రీనిధి, ఉపాధ్యాయులు శ్రీని వాస్, రమేష్, సంతోష్, రాజు, తిరుపతి, రాజు, సుమంగళి, శోభ, రేఖ, లావణ్య, సునంద, మౌనిక, కళ్యాణి,రేణుక, షమీమా, జలజ, శాంత, పద్మ, రేణుక, సునీత,స్వాతి, మహాలక్ష్మితోపాటు తాత్కాలిక ఉపా ధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ నాయకుల సంబరాలు

**వేద న్యూస్, రుద్రూర్ :**



జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలలో కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ 24,729 ఓట్ల మెజార్టీతో ఘన విజయం సాధించిన సందర్భంగా రుద్రూర్ మండల కేంద్రంలోని బస్టాండ్ ప్రాంగణంలో కాంగ్రెస్ నాయకులు శుక్రవారం టపాకాయలు పేలుస్తూ సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు తోట అరుణ్ కుమార్, మాజీ జడ్పిటీసి నారోజీ గంగారాం, తోట సంగయ్య, దిశా కమిటీ మెంబర్ నడిపింటి నగేష్, కర్క అశోక్, అడప సాయిలు, పార్వతి ప్రవీణ్, కుర్మాజి సాయిలు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# సేవే నరహరి మార్గం

- నిరుపేదలకు విద్య, వైద్యం, ఉపాధిలో సాయం
- అభాగ్యులకు ఆలయ ఫౌండేషన్ చేయూత
- పరికిపండ్ల నరహరి ఐఏఎస్ మార్గదర్శనంలో ప్రోగ్రామ్స్









**వేద న్యూస్, జమ్మికుంట:**

సేవే మార్గంగా ఉమ్మడి కరీంనగర్ జిల్లా బసంత్‌నగర్‌వాసి ముందుకు సాగుతున్నారు. ఓ వైపు మధ్యప్రదేశ్ రాష్ట్ర కేడర్ ఐఏఎస్ ఆఫీసర్‌గా విధులు నిర్వర్తిస్తూనే.. మరో వైపున ఆలయ ఫౌండేషన్ ద్వారా పేదలకు సేవలందిస్తున్నారు. నిరుపేదలకు విద్య, వైద్యం, ఉపాధిలో సాయం చేస్తూ.. అభాగ్యులకు చేయూతను అందిస్తున్నారు.

**మట్టిలో మాణిక్యం**

ఉమ్మడి కరీంనగర్ జిల్లా ప్రస్తుత పెద్దపల్లి జిల్లా బసంతినగర్‌లోని పేద కుటుంబంలో జన్మించిన పరికిపండ్ల నరహరి.. ప్రభుత్వ పాఠశాలల్లోనే చదువుకున్నారు. తండ్రి దర్జీ పని చేస్తూ ఆయన్ను చదివించగా, లక్ష్య సాధనకు కష్టపడి చదవి ఐఏఎస్ అయ్యారు. తనను ఇంతటి వాడిని చేసిన సమాజానికి తిరిగి తోచినంతలో సేవ చేయాలని భావించి.. 2014లో ఆలయ ఫౌండేషన్ స్థాపించారు. దాని ద్వారా సామాజిక సేవా కార్యక్రమాలకు నరహరి శ్రీకారం చుట్టారు. ఈ క్రమంలోనే 2023లో బసంత్ నగర్‌లో రూ. 50 లక్షల వ్యయంతో శంకర్ ఐ విజన్ ఆస్పత్రి నిర్మించి..కంటి సమస్యలతో బాధపడుతున్న ప్రజలకు సేవలు అందిస్తున్నారు. ఉత్తర తెలంగాణలోని ఉమ్మడి కరీంనగర్, వరంగల్ ఆదిలాబాద్ ప్రజలు ఆస్పత్రిని ఆశ్రయిస్తున్నారు.

**వికలాంగులకు జైపూర్ ఫుట్స్**

ఆలయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నరహరి మార్గదర్శనంలో వికలాంగులకు జైపూర్ ఫుట్స్, వీల్ చైర్స్ ఉచితంగా అందజేస్తున్నారు. ఆత్మహత్య బాధిత కుటుంబాలకు ఆర్థిక సాయం చేస్తున్నారు. ఇంటర్, డిగ్రీ డ్రాపవుట్‌లకు ఉపాధి అవకాశాలను కల్పిస్తున్నారు. వారిని హైదరాబాద్‌కు పంపించి.. పలు కోర్సులు ఎలక్ట్రీషియన్, టూ వీలర్ బైక్ రిపేర్ తదితరాల్లో స్కిల్స్ పెంపొందించి.. తద్వారా జాబ్ ఎంప్లాయ్‌మెంట్ అవకాశాలు కల్పిస్తున్నారు. అలా విదేశాలకు వెళ్లిన వారు సైతం ఉన్నారు. ఆర్థికంగా వెనకబడిన కుటుంబాలకు చేయూతను అందిస్తున్నారు. ఆలయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో తలసేమియా బాధితులకు రక్తదానం క్యాంపులతో పాటు ఉచిత వైద్య శిబిరాలను నిర్వహిస్తున్నారు. హరితహారం వంటి కార్యక్రమాల్లోనూ ఆలయ ఫౌండేషన్ సభ్యులు పాల్గొన్నారు. కరోనా లాక్ డౌన్ టైంలో ప్రత్యేక సేవలందించిన 'ఆలయ' ఫౌండేషన్ వారి సేవలను ప్రజలు ప్రశంసిస్తున్నారు.

**పేదలకు సేవే లక్ష్యం: పరికిపండ్ల నరహరి ఐఏఎస్**

పేదల కష్టనష్టాలు తెలిసిన వ్యక్తిగా సమాజంలోని పేద ప్రజలకు సేవ చేయాలనే లక్ష్యంగా నా వంతుగా పని చేస్తున్నా. నిరుపేద కుటుంబాలకు చెందిన యువతీ యువకులకు విద్య, వైద్యం, ఉపాధి అవకాశాల కల్పనకు కృషి చేస్తున్నాం. ఆలయ ఫౌండేషన్ ద్వారా ఈ పనులతో పాటు సామాజిక సేవా కార్యక్రమాలనూ చేపడుతున్నాం. శంకర్ ఐ విజన్ ఆస్పత్రి ద్వారా పేదలకు ఉచితంగా కంటి ఆపరేషన్లు చేయిస్తున్నాం. అవసరమైన వారికి పలు రకాలు సాయం చేస్తున్నాం.

**ఆలయ ఫౌండేషన్ ద్వారా సేవా కార్యక్రమాలు: గాదె గుణసాగర్, స్టేట్ కో ఆర్డినేటర్, జమ్మికుంట**

ఆలయ ఫౌండేషన్‌లో పదేండ్లుగా పని చేస్తున్నా. నిరుపేద యువతీ యువకులకు విద్య, వైద్య, ఉపాధి అవకాశాల విషయమై ఫౌండేషన్‌ను సంప్రదించిన వారికి సేవ చేస్తున్నా. జైపూర్ ఫుట్స్, వీల్ చైర్స్ అవసరమైన వికలాంగులకు అందజేస్తున్నాము. సేవలకు సంబంధించి అవసరమైన వారు తనను 96521 10751 నంబర్‌లో సంప్రదించొచ్చు.

## అవగాహనతోనే వరదలు, నీటి ముంపు నుంచి రక్షణ

- అదనపు కలెక్టర్ గడ్డం నగేష్



**వేద న్యూస్,రాజన్న సిరిసిల్ల:**


అవగాహనతోనే వరదలు, నీటి ముంపు నుంచి రక్షణ పొందవచ్చని అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ పేర్కొన్నారు. కమ్యూనిటీ అవేర్ నెస్ లో భాగంగా భారత ప్రభుత్వం, హోమ్ శాఖ ఆదేశాల మేరకు ఎన్డీఆర్ఎఫ్ బెటాలియన్, సిరిసిల్ల అగ్నిమాపక శాఖ ఆధ్వర్యంలో సిరిసిల్ల పట్టణంలోని మానేరు తీరంలో మాక్ డ్రిల్ నిర్వహించగా, ముఖ్య అతిథిగా అదనపు కలెక్టర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా విహారయాత్ర లకు వెళ్లే పర్యాటకులు, సరదాగా నదీ తీరాల్లో విహరించే వారు, ఈత రాని వారు నీళ్ళల్లో మునిగి పోయినప్పుడు డ్రిల్ చూపించిన విధంగా చేస్తే ప్రాణాలు ఎలా కాపాడుకోవచ్చో వివరించారు. వరదలు సంభవించినప్పుడు, ఆకస్మాతుగా నీరు పట్టణాలు, గ్రామాల్లోకి వచ్చినప్పుడు అందుబాటులో ఉన్న ఖాళీ బాటిల్స్, క్యాన్స్, థెర్మాకోల్ షీట్స్, ప్లాస్టిక్ బిందెలు ఎండిన కొబ్బరి బొండాలు మొదలగునవి ఉపయోగించి నీటిలో తెలియాడే పద్ధతులు తెలియజేశారు. నీటిలో మునిగి పోతున్న వ్యక్తి ని ఎలా లాక్కు రావాలి అని వివిధ పద్ధతులలో చూపించారు. బయటకు తీసుకు వచ్చిన వ్యక్తికి సీ పీ ఆర్, కృత్రిమ శ్వాస ఎలా కల్పించాలి, నీరు ఎలా బయటికి రప్పించాలో ప్రాక్టికల్ గా చూపించారు. అనంతరం అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ మాట్లాడారు. ఇలాంటి అవగాహన కార్యక్రమాలు ఆపద సమయంలో ఎంతో మేలు చేస్తాయని తెలిపారు. అవగాహన పొందిన వారు తమ కుటుంబ సభ్యులు, సమీప ప్రజలకు వివరించాలని పిలుపుఇచ్చారు. చాలా చక్కగా మాక్ డ్రిల్ చేసిన ఎన్డీఆర్ఎఫ్ బెటాలియన్, సిరిసిల్ల అగ్నిమాపక శాఖ అధికారులు, సిబ్బందిని అభినందించారు. కార్యక్రమంలో సిరిసిల్ల ఆర్డీవో వెంకటేశ్వర్లు, ఎన్డీఆర్ఎఫ్ కమాండెంట్ గౌతం, జిల్లా అగ్ని మాపకశాఖ అధికారి శ్రీనివాస్ రెడ్డి, డీఏఓ అఫ్జల్ బేగం, సీపీఓ శ్రీనివాసాచారి, జిల్లా మత్స్య శాఖ అధికారి సౌజన్య, అధికారులు, సిబ్బంది, ఎన్ఎస్ఎస్ స్టూడెంట్స్, మత్స్యకారులు తదితరులు పాల్గొన్నారు.

## కలుషితమవుతున్న త్రాగు నీరు..!

- ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్న అధికారులు

**వేద న్యూస్, రుద్రూర్ :**

ప్రజలకు రక్షిత నీటిని అందించే లక్ష్యంతో గ్రామాల్లో ఏర్పాటు చేసిన పథకాలు గాడి తప్పుతున్నాయి. ఆరోగ్యకరమైన తాగునీటిని అందించాల్సింది పోయి అపరిశుభ్ర నీటిని సరఫరా చేస్తున్నాయి. నీరు నిల్వ చేసే ట్యాంకులను నిర్లక్ష్యంగా వదిలేస్తుండడంతోనే ప్రజలు రోగాల బారిన పడుతున్న సందర్భాలు ఉంటున్నాయి. రుద్రూర్ మండల కేంద్రంలోని 9 వ వార్డులో గల శ్రీ రామలింగ చౌడేశ్వరి ఆలయం ప్రక్కన ఉన్న వాటర్ ట్యాంక్ పూర్తిగా శిథిలావస్థకు చేరి, పెచ్చులు ఊడిపోయి, ఇనుప చువ్వలు బయటకు దర్శనమిస్తున్నాయి. ఈ వాటర్ ట్యాంక్ ఎప్పుడు కూలుతుందోనని కాలనీవాసులు తీవ్ర భయందోలనకు గురవుతున్నారు. ఈ శిథిలావస్థకు చేరిన వాటర్ ట్యాంక్ గురించి అధికారులు పట్టించుకోకుండా ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతు న్నారన్నారు. ఈ వాటర్ ట్యాంక్ కు గత ఇదేళ్ల నుండి మెట్లు కూడా లేవని, అధికారుల పర్యవేక్షణ లోపంతో కలుషి తమైన త్రాగునీరు వస్తుందని, ఈ నీరు త్రాగడం వలన రోగాల భారిన పడుతు న్నామని కాలనీవాసులు తీవ్రంగా మండి పడుతున్నారు. ఇప్ప టికైనా అధికారులు వెంటనే స్పందించి శిథిలావస్థకు చేరిన వాటర్ ట్యాంక్ పై దృష్టి సారించాలని కాలనీ వాసులు కోరుతున్నారు.



## అంగన్వాడీ సెంటర్ లో బాలల దినోత్సవ వేడుకలు

**వేద న్యూస్, రుద్రూర్ :**

రుద్రూర్ మండల కేంద్రంలోని అంబం(ఆర్) గ్రామంలో గల అంగన్వాడి సెంటర్ లో శుక్రవారం బాలల దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. చిన్నారులు ఆట, పాటలతో బాలల దినోత్సవ వేడుకలను జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



## బాధితులకు మొబైల్ ఫోన్ అప్పగింత

**వేద న్యూస్, రుద్రూర్:**




రుద్రూర్ మండలంలోని రాణంపల్లి గ్రామానికి చెందిన కొండల్వాడి సాయికుమార్, రాయకూర్ గ్రామానికి చెందిన అవుటి ఆదర్శ్ తమ మొబైల్ ఫోన్ ను పోగొట్టుకోవడంతో స్థానిక పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయగా, ఈ మేరకు పోలీసులు సిఈఐఆర్ పోర్టల్ ద్వారా మొబైల్ ఫోన్ ను కనుగొని శుక్రవారం ఎస్సై సాయన్న పోలీస్ స్టేషన్ లో బాధితులకు తిరిగి ఫోన్ లను అప్పగించారు. ఈ సందర్భంగా ఆయన ఎస్ఐ, పోలీసు సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు.

## ఘనంగా బాలల దినోత్సవ వేడుకలు

**వేద న్యూస్, శాయంపేట:**



శాయంపేట మండలం కాట్రపల్లి గ్రామంలోని సి యస్ ఐ బి జె యం ఉన్నత పాఠ శాలలో బాలల దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో భాగంగా పాఠశాల కరస్పాండెంట్ రెవరెండ్ జూన్ చెరియన్ విద్యార్థిని విద్యార్థులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రిన్సిపాల్ అనిల్ కుమార్ మాట్లాడుతూ నేటి బాలలే రేపటి దేశ భవిష్యత్ అభివృద్ధికి పునాదులు అని అందరు మీ హక్కుగా మంచిగా చదువుకొని తల్లిదండ్రులకు మంచి పేరును , చదువు నేర్పిన గురువులకు పాఠశాలకు మంచి పేరును తేవాలని, భవిష్యత్తులో ఉన్నతమైన స్థాయిలో ఉండాలని ఆకాంక్షించారు. అనంతరం ర్యాలీ నిర్వహనిర్వహించారు. పిల్లలందరికీ ఆటల పోటీలు నిర్వహించి బహుమతి లను అందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రాజు నాయక్, రాజన్న, జెస్విన్, బిజయ్, ప్రవళిక, శైలజ, మౌన్యా, శృతి, ఉమ, లిబి, లింగు నాయక్ , విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## ఉన్నత పాఠశాలలో స్వయం పాలన దినోత్సవం

**వేద న్యూస్, మెట్ పల్లి:**




జడ్పి. హెచ్.ఎస్ .మేడిపల్లి (పడమర)లో బాలల దినోత్సవం సందర్భంగా పదవ తరగతి విద్యార్థులచే స్వయంపాలన దినోత్సవాన్ని ఘనంగా జరుపుకు న్నారు. 10వ తరగతి విద్యార్థులందరూ ఒకరోజు ఉపాధ్యాయులుగా ఉత్సాహంగా పాల్గొన్నారు. తర్వాత జరిగిన కార్య క్రమంలో విద్యార్థులు అందరూ బాలల దినోత్సవం ప్రాధాన్యతను గురించి ఉప న్యాసించారు. విద్యార్థులు ఆటలు, పాటలు, నృత్యాలతో కార్యక్రమాన్ని ఉల్లాసంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం లో ప్రధాన ఉపాధ్యాయులు సిహెచ్. నాగమణి,ఉపాధ్యాయులు శ్రీదేవి, పద్మలత, నాగన్న, జ్యోతి, భీమన్న, లక్ష్మి, సొప్పరి శ్రీనివాస్ లు పాల్గొన్నారు.

# శ్రీనివాస్ రెడ్డి ని పరామర్శించిన ఎమ్మెల్యే

**వేద న్యూస్,బోయినిపల్లి:**



బోయినిపల్లి మండలం దేశాయిపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు పెండ్యాల శ్రీనివాస్ రెడ్డి, తల్లి పెండ్యాల నర్సమ్మ, ఇటీవల అనారోగ్యంతో మృతిచెందగా వారి కుటుంబ సభ్యులను స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి పరామర్శించిన చొప్పదండి శాసన సభ్యులు డా. మేడిపల్లి సత్యం. ఆయన వెంట కాం గ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ఉన్నారు.

# ఆట పాటలతో అలరించిన విద్యార్థులు

**వేద న్యూస్, మహబూబాబాద్ :**




మహబూబాబాద్ జిల్లా, గూడూరు మండలం, సీతానగరం ప్రాథమిక పాఠశాలలో నవంబర్ 14 ను పురస్కరించుకుని బాలల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు ఆట పాటలతో అలరించారు. అనంతరం విద్యార్థిని కీర్తన విద్యార్థులు నెహ్రూ జీవిత చరిత్ర ను తోట విద్యార్థులకు వివరించారు. అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాలు పులి దేవేందర్ ముదిరాజ్ మాట్లాడుతూ పిల్లలకు నెహ్రూ అంటే ఇష్టం అని, పిల్లల ఆనందం కోసం ఇలాంటి కార్యక్రమాలు చేయడం వలన పిల్లలలో నూతన ఉత్సాహం కలుగుతుందని,పిల్లల ప్రదర్శన అందరినీ ఆకట్టుకుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయురాలు చర్ప.దేవి, అంగ న్వాడీ సూపర్వైజర్ శ్యామల,హెల్త్ డిపార్ట్మెంట్ నుండి ఈశ్వరి, రమ్య లు,అంగన్వాడీ టీచర్స్ చుంచ శ్రీలత, కమల, ఆయా వీరమ్మ, తల్లి దండ్రులు మైదం రాజు, పులి శిరీష లతో పాటు విద్యార్థులు పాల్గొన్నారు.

# ఘనంగా బాలల దినోత్సవం వేడుకలు

**వేద న్యూస్,బోయినిపల్లి:**




రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండలం అనంతపల్లి ప్రాథమిక పాఠశాలలో శుక్రవారం బాలల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా స్వయం పరిపాలన దినోత్పవం కూడా నిర్వహించుకున్నారు. విద్యార్థులే ఉపాధ్యాయులుగా, ప్రధానోపాధ్యాయులుగా పిఈటిగా, అటెండర్లుగా అత్యంత ఉత్సాహంగా పాలొన్నారు. పాఠశాల ప్రధానోపా ధ్యాయులు జి. గురుదేవ్ విద్యార్థులం దరికీ బాలల దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు వి.రాజశేఖర్ ,అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ నాయిని అంజలి, అంగన్వాడీ టీచర్ భారతి, తల్లి దండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# బీహార్ ప్రజలకు ధన్యవాదాలు

**- బిజెపి యువ నాయకుడు శివ**

**వేద న్యూస్, వరంగల్:**



బీహార్ ప్రజలు ఎన్డీయేపై ఉంచిన అపార విశ్వాసానికి హృదయపూర్వక శాయంపేట మండలం బిజెపి యువ నాయకుడు లడే శివ కృతజ్ఞతలు తెలిపారు. ప్రజలు అభివృద్ధికి, శాంతి–భద్రతలకు, మంచి పాలనకు అనుకూలంగా తీర్పు ఇచ్చిన తీరు దేశ ప్రజలకు స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. ప్రజాస్వామ్య విలువలను కాపాడడంలో బీహార్ ప్రజలు చూపిన అచంచల నిబద్ధత.. ప్రశంసనీయం అని శివ అభి,ప్రాయపడ్డారు. బీహార్ ఇచ్చిన ఈ తీర్పు దేశ భవిష్య త్తుకు దిశానిర్దేశం చేస్తుందని, అభివృద్ధి మార్గం లో భారత్ మరింత బలంగా ముందుకు సాగు తుందనే నమ్మకం వ్యక్తం చేశారు.

# ఎస్ఆర్ డీజీ స్కూల్ లో బాలల దినోత్సవ వేడుకలు

**వేద న్యూస్, కరీంనగర్ :**




పట్టణంలోని అశోక్‌నగర్‌లోని ఎస్ ఆర్ డిజి స్కూల్‌లో బాలల దినోత్సవంను జరిపారు. విద్యార్థులు ఆనం దం మరియు ఉత్సాహం మధ్య సాంస్కృతిక కార్యక్రమాల్లో పాల్గొనేలా ప్రోత్సహించబడ్డారు. ఈ సందర్భం గా ఎస్ ఆర్ డీజీ స్కూల్స్ జోనల్ ఇంచార్జ్ శశిధర్ మాట్లా డుతూ నెహ్రూ పుట్టినరోజును బాలల దినోత్సవంగా జరుపుకోవడం ఆనందంగా ఉందని అన్నారు. భారతదేశ భావి పౌరులుగా మనం మన దేశానికి ఎంతో సేవ చేయాలని ఆయన అన్నారు. విద్యార్థులు మానసికంగా సంతోషంగా ఉండటానికి సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించాలని అన్నారు. నెహ్రూ పుట్టినరోజున బాలల దినోత్సవం జరుపుకోవడం ఆనందంగా ఉందని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం

**వేద న్యూస్, వరంగల్ టౌన్:**



జాతీయ బాలల దినోత్సవం (జవహర్ లాల్ నెహ్రూ జయంతి) సందర్భంగా నగరంలోని 42వ డివిజన్ రంగశాయిపేటలో గల అరవింద పబ్లిక్ స్కూల్ లో శుక్రవారం విద్యార్థులు స్వయం పరిపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులే ఉపాధ్యాయులుగా తోటి విద్యార్థులకు పాఠాలు బోధించారు. ప్రిన్సిపాల్ గా ఆయేషా బేగం, ఉపాధ్యాయులుగా మిగతా విద్యార్థులు వ్యవహరించి వారి అనుభవాలను పంచుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన పాఠశాల కరస్పాండెంట్ పంచకం నర్సయ్య ఉపాధ్యాయులుగా చక్కటి ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులను ప్రదానం చేశారు. అనంతరం విద్యార్థులందరికీ మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కరస్పాండెంట్ పంచకం నర్సయ్య మాట్లాడుతూ విద్యార్థులను, సమాజాన్ని సరైన మార్గంలో ముందుకు తీసుకుని వెళ్ళటంలో ఉపాధ్యాయుల కృషి అనిర్వచనీయమైనదని తెలిపారు. నేటి బాలలే రేపటి పౌరులు కాబట్టి ఈ స్వయం పరిపాలన దినోత్సవం విద్యార్థుల యొక్క నాయకత్వ లక్ష లక్షణాలను పెంపొందించడానికి, వారి యొక్క బాధ్యతలను తెలియజేయడానికి ఉపయోగపడుతుందని అన్నారు. ఈ స్వయం పరిపాలన దినోత్సవంలో ఉపాధ్యాయులుగా కె అద్వైత కేతన, మునిబా, రిజ్వాన, ఎన్ విజయలక్ష్మి, ఏ మన్విత, ఎం రీతిక, ఆర్ భవిత శ్రీ, ఆర్ సహస్ర, ఎన్ స్నికిత శ్రీ, డి అక్షిత్, ఏ శివా నంద్, కె సుశాంత్, పిఈటి గా ఎండి ఆయాన్ వ్యవహరించారు. ఈ కార్య క్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# సామాజిక భద్రత పథకాలపై అవగాహన




**వేద న్యూస్,శాయంపేట:**

మహిళలందరికీ సామాజిక భద్రత పథకాలపై అవగాహన కార్యక్రమం ను సురేఖ మండల సమైక్య కార్యాలయంలో నిర్వహించారు. ఈ సమావేశానికి సి ఎఫ్ ఎల్ కౌన్సిలర్ మారపెల్లి క్రాంతి కుమార్ అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథిగా శాయంపేట ఎస్బిఐ బ్యాంక్ క్యాష్ ఆఫీసర్ గుండేటి రాజేష్ హాజరు అయి వారు మాట్లాడుతూ మనం ఏదైనా లోన్ తీసుకునే అవకాశం వచ్చినప్పుడు ఎంత వడ్డీ చెల్లిస్తున్నామో కనీసం అవగాహన ఉండాలి, మన బ్యాంకు ఖాతా ఎప్పటికప్పుడు స్టేట్మెంట్ చూసుకుంటూ జాగ్రత్తగా ఉండాలని, చాలా కొత్త కొత్త పద్ధతు లలో మోసాలు జరుగుతున్నాయి వాటిని పసిగట్టి జాగ్రత్తగా ఉండాలని వారు అన్నారు, ప్రతి ఒక్కరికి బ్యాంకు ఖాతా అవసరమని బ్యాంకు ఖాతా కలిగిన ప్రతి ఒక్కరూ కేవైసీ అప్డేట్ చేయించుకోవాలని సామాజిక భద్రత పథకాలైన ప్రధానమంత్రి సురక్ష బీమా యోజన, ప్రధానమంత్రి జీవనజ్యోతి భీమ యోజన, అటల్ పెన్షన్ యోజన, పథకాలను సద్వినియోగం చేసుకోవాలని వారు సూచించారు. అపరిచిత వ్యక్తులకు తమ ఖాతాలకు సంబంధించిన వివరాలను, ఓటిపి ఎవరికి షేర్ చేయొద్దు అని సైబర్ నేరాల పట్ల చాలా జాగ్రత్తగా ఉండాలని అన్నారు. ఒకవేళ సైబర్ క్రైమ్ జరిగినట్లయితే వెంటనే టోల్ ఫ్రీ నెంబర్ 1930 కి ఫిర్యాదు చేయలీ అన్నారు. ఈ కార్యక్రమంలో సి ఎఫ్ ఎల్ కౌన్సిలర్ మారపేల్లి విజయ్ కుమార్, కల్పన తదితరులు పాల్గొన్నారు.

# ఉప ఎన్నికలో కాంగ్రెస్ ఘన విజయం

కార్యాలయం గాంధీభవన్ వరకు కాంగ్రెస్ కార్యకర్తల సంబరాలు సందడి చేశాయి. పూల వర్షం, బాణాసంచా, బైక్ ర్యాలీలతో ప్రాంతమంతా పండుగ వాతావరణం నెలకొంది. సీఎం రేవంత్ రెడ్డి, పీసీసీ నేతలు, స్థానిక కార్యకర్తలు ఈ గెలుపు పార్టీకి కొత్త ఉత్సాహాన్ని తెచ్చిందని పేర్కొన్నారు. ఈ విజయం 2028 అసెంబ్లీ ఎన్నికల దిశగా కాంగ్రెస్‌కి బలం చేకూర్చే కీలక మలుపుగా చూడబడుతోంది.

# సంక్షేమమే కాంగ్రెస్‌కు భారీ మెజార్టీ తెచ్చింది

కాంగ్రెస్ భారీ విజయం సాధిస్తుందని సురేఖ అంచనా వేశారు. త్వరలో జరగబోయే అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ ట్రిబుల్ డిజిట్ దాటే సీట్లు గెలుస్తుందని ఆమె ధీమా వ్యక్తం చేశారు. బీసీ రిజర్వేషన్లను అడ్డుకుంటున్న బీజేపీకి ఈ ఫలితాలు ప్రజలు ఇచ్చిన బలమైన హెచ్చరిక అని ఆమె వ్యాఖ్యానించారు. షేక్‌పేట్%–%యూసుఫ్‌గూడలో వచ్చిన మెజార్టీపై ఆమె మరోమారు ఆనందం వ్యక్తం చేశారు.

# ఎన్డీఏ కూటమికి పవన్ శుభాకాంక్షలు

డెస్క్ : బీహార్ అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు ఎన్డీఏ విజయం దిశగా సాగుతుండటంపై ఆంధ్రప్రదేశ్‌లో కూడా రాజకీయ ప్రతిస్పందనలు వెల్లువెత్తుతున్నాయి. రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ఎన్డీఏ కూటమికి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపి, ఇది మోదీ%–%నితీశ్ నాయకత్వంపై ప్రజలు ఉంచిన విశ్వాసానికి నిదర్శనమని అన్నారు. అభివృద్ధి, పారదర్శకత, మంచి పాలన కోరుకునే ప్రజల తీర్పు బీహార్‌లో స్పష్టంగా ప్రతిబింబించిందని ఆయన పేర్కొన్నారు. పవన్ కల్యాణ్ మాట్లాడుతూ, బీహార్ ప్రజలు ఎన్నికల ద్వారా ఇచ్చిన ఈ బలమైన సందేశం దేశానికి దిశానిర్దేశం చేస్తుందని తెలిపారు. ప్రధాని మోదీ సమగ్ర అభివృద్ధి, సంక్షేమం, భద్రతా రంగాల్లో చూపుతున్న నాయకత్వం ప్రజల మన్ననలు అందుకుంటోందని చెప్పారు. "ప్రజలు మంచి పాలన ఎవరితో పొందగలరో తీర్పు ద్వారా మరోసారి స్పష్టం చేశారు" అని పవన్ అభిప్రాయపడ్డారు. ఎన్డీఏ భాగస్వామ్య పక్షాలన్నింటితో పాటు, కూటమి కార్యకర్తల శ్రమను కూడా ఆయన ప్రశంసించారు. వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ కూడా బీహార్ ఫలితాలపై స్పందించారు. ఈ తీర్పు దేశ రాజకీయ గమనాన్ని సూచిస్తోందని తెలిపారు. మోదీ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి ప్రాజెక్టులు దేశ ప్రజల్లో విశ్వాసం పెంచాయని ఆయన పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో మాదిరిగానే బీహార్‌లోనూ 'డబుల్ ఇంజిన్' ప్రభుత్వంపై ప్రజలు నమ్మకం ఉంచుతున్నారని వ్యాఖ్యానించారు. ఈ ఫలితాల నేపథ్యంలో ఎన్డీఏ దేశవ్యాప్త రాజకీయ ప్రభావం మరింత బలోపేతం అవుతుందన్న విశ్లేషణ వెలువడుతోంది. బీహార్‌లో వచ్చిన తీర్పు భవిష్యత్ ఎన్నికలపై కూడా ప్రభావం చూపొచ్చని రాజకీయ విశ్లేషకులు అంచనా వేస్తున్నారు.

# ఎర్రచందనం అక్రమ రవాణాపై అప్పినపల్లి గ్రామస్తుల ధైర్యవంతమైన పోరాటం

డెస్క్ : చిత్తూరు జిల్లాలో ఎర్రచందనం స్మగ్లింగ్‌పై ప్రజలు స్వయంగా ముందుకు రావడం స్థానికంగా చర్చనీయాంశంగా మారింది. ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ తీసుకుంటున్న చర్యలకు ప్రేరణగా అప్పినపల్లి గ్రామస్తులు శుక్రవారం ఉదయం స్మగ్లర్ల వాహనాన్ని వెంబడించి నిలువరించారు. అక్రమంగా రవాణా అవుతున్న ఎర్రచందనం దుంగలను అటవీశాఖకు అప్పగించడం ద్వారా గ్రామస్తులు ప్రజా భాగస్వామ్యానికి నిదర్శనంగా నిలిచారు.

తిరుపతి ఫ్లయింగ్ స్క్వాడ్ పులిచర్ల వద్ద తనిఖీలు నిర్వహిస్తున్న సమయంలో టవెరా వాహనం అనుమానాస్పదంగా దూసుకెళ్లడంతో అటవీ అధికారులు వెనకేసరుకుపోయారు. వాహనంలో ఉన్న ఇద్దరు వ్యక్తులు మార్గమధ్యంలో దూకి పారిపోయగా, డ్రైవర్ వాహనాన్ని వేగంగా నడుపుకుంటూ ముందుకు వెళ్లాడు. వెంటనే అధికారులు అప్పినపల్లి గ్రామస్తులకు సమాచారమిచ్చారు. సమాచారం అందిన వెంటనే గ్రామస్తులు ఆ వాహనాన్ని వెంబడించి ఆపివేయడంతో డ్రైవర్ కూడా భయపడి వాహనం వదిలి పారిపోయాడు. అనంతరం అటవీశాఖ అధికారులు, పోలీసులు వాహనాన్ని తనిఖీ చేయగా అక్రమంగా తరలిస్తున్న 10 ఎర్రచందనం దుంగలు బయటపడ్డాయి. గ్రామస్థుల సహకారంతో దుంగలను అధికారులు స్వాధీనం చేసుకున్నారు. ఈ ఘటనను అటవీ అధికారులు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ దృష్టికి తీసుకురాగానే ఆయన అప్పినపల్లి గ్రామస్తుల ధైర్యం, చొరవను అభినందించారు. ప్రజల సహకారంతో ఎర్రచందనం స్మగ్లింగ్‌ను అరికట్టగలమని ఆయన పేర్కొన్నారు. "పవన్ కళ్యాణ్ స్ఫూర్తితోనే దొంగలను నిలువరించాం" అని గ్రామస్తులు గర్వంగా తెలిపారు.



# ఐఎంఏ' 2కె రన్ సక్సెస్

- జెండా ఊపి ప్రారంభించిన సీనియర్ వైద్యులు డాక్టర్ ముక్క రాజేశ్వరయ్య
- వరల్డ్ డయాబెటిస్ డే సందర్భంగా..




**వేద న్యూస్, జమ్మికుంట:ఓ**

జమ్మికుంట పట్టణంలో ఐఎంఏ ఆధ్వర్యంలో వరల్డ్ డయాబెటిస్ డే సందర్భంగా శుక్రవారం 2కే రన్ నిర్వహించారు. ప్రముఖ సీనియర్ వైద్యులు డాక్టర్ ముక్క రాజేశ్వరయ్య జండా ఊపి ప్రారంభించారు. మోత్కులగూడెం చౌరస్తా నుండి గాంధీ చౌరస్తా మీదుగా ప్రభుత్వ డిగ్రీ కళాశాల వరకు ర్యాలీ కొనసాగింది. ఈ సందర్భంగా ఐఎంఏ మాజీ అధ్యక్షుడు అంకం సుధాకర్ మాట్లాడుతూ, ఆహార నియంత్రణతోనే షుగర్ వ్యాధి నియంత్రించవచ్చునని, దానితోపాటు వ్యాయామం క్రమం తప్పకుండా చేయడం ద్వారా మధుమేహాన్ని నియంత్రించవచ్చునని తెలిపారు. అనంతరం ప్రస్తుత ఐఎంఏ అధ్యక్షుడు డాక్టర్ తిరుపతి మాట్లాడుతూ, షుగర్ వ్యాధి వచ్చినవారు ఆహార నియంత్రణతో పాటు వ్యాయామం చేస్తూ షుగర్ ను కంట్రోల్ లో ఉంచుకోవాలని, అలాగే భవిష్యత్తులో ఈ వ్యాధి బారిన పడకుండా ఉండాలంటే డాక్టర్ల సూచన మేరకు ఆహారాన్ని తీసుకోవాలని పేర్కొన్నారు. ఇప్పటికే ప్రపంచంలోనే అత్యధిక షుగర్ వ్యాధిగ్రహస్తులు ఇండియాలోనే ఎక్కువగా ఉన్నారని ఆయన తెలిపారు. డాక్టర్లు మాట్లాడుతూ.. సాధ్యమైనంతవరకు మధుమేహం రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని , దాని ద్వారా శరీరం లో ఇతర భాగాలపై దుష్ప్రభావం చూపుతాయని చెప్పారు. ముఖ్యంగా మహిళలు షుగర్ వ్యాధి రాకుండా జాగ్రత్తలు తీసుకోవాల ని వీలైనం తవరకు వ్యాయామం చేస్తూ.. నాణ్యమైన ఆహారాన్ని తీసు కోవాలని సూచించారు. డిగ్రీ కాలేజీ గ్రౌండ్లో ఏర్పాటుచేసిన ఉచిత మధుమేహ శిబిరాన్ని ఐఎంఏ డాక్టర్లు ప్రారంభించారు. ఈ శిబిరంలో సుమారు వందమందికి మధుమేహ పరీక్షలు చేసి వారికి మందులు పంపిణీ చేసినట్లు ఐఎంఏ హుజురాబాద్ జమ్మికుంట బ్రాంచ్ అధ్యక్షుడు డాక్టర్ కనవేన తిరుపతి తెలిపారు.

# డయాబెటిస్ నివారణకు జీవనశైలే ఆయుధం

- కేయూ వైస్ చాన్సలర్ ప్రో ప్రతాప్ రెడ్డి



**వేద న్యూస్, కేయూ:**

ప్రపంచ డయాబెటిస్ దినోత్సవం సందర్భంగా కాకతీయ యూని వర్సిటీ డీన్, స్టూడెంట్ అఫైర్స్ మరియు మేఘన మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ సంయుక్త ఆధ్వర్యంలో వాకథాన్ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన కాక తీయ యూనివర్సిటీ వైస్ చాన్సలర్ ప్రొ. ప్రతాప్ రెడ్డి, రిజిస్ట్రార్ ప్రొ. రామచంద్రం జెండా ఊపి వాకథాన్‌ను ప్రారంభించారు. ఈ వాకథాన్ కేయూ మొదటి గేట్ వద్ద ప్రారంభమై గోపాలపురంలోని మేఘన మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ వరకు సాగింది. ముఖ్య అతిథిగా పాల్గొన్న కేయూ వైస్ చాన్సలర్ ప్రొ. ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ: “డయాబెటిస్‌ను నివారించడానికి రోజూ నడక, వ్యాయామం, బరువు నియంత్రణ అత్యంత ముఖ్యం. చక్కెర, ప్రాసెస్ చేసిన ఆహారాలు తగ్గించి, కూరగాయలు–పండ్లు ఎక్కువగా తీసుకోవాలి. మానసిక ఒత్తిడిని తగ్గించుకోవడమూ, క్రమం తప్పకుండా ఆరోగ్య పరీక్షలు చేయించుకోవడమూ ప్రతి ఒక్కరి బాధ్యత.” అని సూచించారు. హాస్పిటల్ డైరెక్టర్ డా. మేఘన భగీరథ్ మాట్లాడుతూ: “డయాబెటిస్ నివారణకు ఆరోగ్యకరమైన జీవనశైలి, సమతుల్య ఆహారం, శారీరక విన్యాసాలు చాలా అవసరం. ప్రపంచ డయాబెటిస్ దినోత్సవం ప్రజల్లో అవగాహన పెంచడం, ముందస్తు నిర్ధారణ ద్వారా డయాబెటిస్ కారణంగా వచ్చే సంక్లిష్టతలను తగ్గించడం కోసం నిర్వహిస్తారు.” అని తెలిపారు. వాకథాన్ అనంతరం మేఘన హాస్పిటల్ వద్ద విద్యార్థులకు పోస్టర్ ప్రజెంటేషన్ నిర్వహించి బహుమతులు అందచేశారు. కార్డియాక్ స్పెషలిస్ట్ డా భగీరథ సి.పీ.ఆర్ పై డెమో ఇచ్చి అవగాహన విద్యార్థులకు అవగాహన కల్పించారు. కార్యక్రమానికి వచ్చిన అధ్యాపకులకు సీ.పీ.ఆర్ కిట్ లను ఉచితంగా అందచేశారు. ఈ కార్యక్రమం నిర్వహణలో భగీరథ్ కార్డియాక్ కేర్ సెంటర్, విజ్డమ్ చారిటబుల్ ట్రస్ట్, వరంగల్ ఫౌండేషన్, అక్షరశక్తి, సంఘంటి ఆర్ట్స్ అకాడమీ, “నేను సైతం”, యూత్ ఫర్ సేవా, శ్రియన్ మీడియా, వెల్ ఓ సిటీస్ సంస్థలు తమ సహకారం అందించాయి. ఈ కార్యక్రమంలో ప్రొ. మామిడాల ఇస్తారి, డీన్ స్టూడెంట్ అఫైర్స్, యూత్ వెల్ఫేర్ అధికారులు డా. రాధిక, డా. బైరీ నిరంజన్, ఫార్మసీఫ్యాకల్టీ ప్రొ. సమ్మయ్య, డా. సూర్య ఓ నారాయణ, డా. సుజాత, డా. సునీత, డా. భాగ్య, డా. సంగీత్ కుమార్, ఎన్.ఎస్.ఎస్. కోఆర్డినేటర్ ప్రొ. ఈసం నారాయణ తదితరులు పాల్గొన్నారు.

# డ్రంకన్ డ్రైవ్ లో పట్టుబడిన 57 మందికి జరిమానాలు

**వేద న్యూస్,రాజన్న సిరిసిల్ల:**

రాజన్న సిరిసిల్ల పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే ఐపీఎస్ ఆదేశాల మేరకు డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహించగా 57 మంది మందు బాబులు పట్టుబడగా వారిని సిరిసిల్ల పట్టణ పోలీసులు శుక్రవారం రోజున కోర్టులో ప్రవేశపెట్టగా 57 మంది మందు బాబులకు జరిమానాలు విధిస్తు మేజిస్ట్రేట్ జయశ్రీ తీర్పు వెల్లడించినట్లు టౌన్ ఇన్స్పెక్టర్ కృష్ణ తెలిపారు. సిరిసిల్ల పట్టణ పోలీస్ స్టేషన్ లో డ్రంక్ అండ్ డ్రైవ్ లోపట్టుబడిన మందు బాబులకు పట్టణ ఇన్స్పెక్టర్ కృష్ణ, ట్రాఫిక్ ఎస్.ఐ దిలీప్ ఆధ్వర్యంలో కౌన్సిలింగ్ నిర్వహించి వారితో ఇంకెప్పుడు మద్యం సేవించి వాహనాలు నడపమని ప్రతిజ్ఞ చేపించారు. ఈ సందర్భంగా సి.ఐ మాట్లాడుతూ ప్రతి రోజు పట్టణ ప్పోలీస్ స్టేషన్ పరిధిలో డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు, వాహన తనిఖీలు నిర్వహించాడం జరిగుతుందని, మద్యం సేవించి వాహనం నడుపుతూ పట్టుబడిన వ్యక్తుల పై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. మద్యం సేవించి వాహనాలు నడుపుతు పట్టుబడిన



వారికి వారి తల్లితండ్రుల, లేదా కుటుంబ పెద్దల సమక్షంలో కౌన్సెల్లింగ్ ఇవ్వడం జరిగుతుందని అన్నారు. మద్యం సేవించి వాహనాలు నడిపి పట్టుబడితే భవిష్యత్తులో వచ్చే ఉద్యోగ అవకాశాలు కానీ, ఉపాధి అవకాశలకు పోలీస్ వెరైఫికేషన్ సమయంలో ఇబ్బందులు కలుగుతయని, ట్రాఫిక్, రోడ్ భద్రత నియమ నిబంధనలను ఉల్లంఘిస్తే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# సిఐఐ సమ్మిట్ లో పాల్గొన్న ఎమ్మెల్యే విజయ్ చంద్ర

**వేద న్యూస్, పార్వతీపురం మన్యం జిల్లా:**

పార్వతీపురం,ఉత్తరాంధ్రను అభివృద్ధి, పెట్టుబడులకు ఐకాన్ గా తీర్చి దిద్దుతున్న సీఎం నారా చంద్రబాబునాయుడు , యువ నాయకులు, ఐటీ శాఖామంత్రి నారా లోకేష్ నాయకత్వంలో పని చేయడం గర్వంగా భావిస్తున్నట్లు ఎమ్మెల్యే బోనెలవిజయ్ చంద్ర పేర్కొన్నారు. రాష్ట్రానికి రూ.10 లక్షల కోట్ల పెట్టుబడులే లక్ష్యంగా విశాఖపట్నం వేదికగా ఈరోజు ప్రారంభమైన సీఐఐ భాగస్వామ్య సదస్సు – 2025లో సహచర ఎమ్మెల్యేలతో కలిసి ఎమ్మెల్యే విజయ్ చంద్ర పాల్గొన్నారు. వివిధ దేశాలు, పరిశ్రమలకు చెందిన ప్రతినిధులు తమ ఉత్పత్తులు, పెట్టుబడులకు సంబంధించిన స్టాల్ లను పరిశీలించాను. అత్యధిక పెట్టుబడులతో ఈ సదస్సు.. రాష్ట్ర చరిత్రలో నిలిచిపోతుందని ఆశిస్తున్నట్లు ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ చంద్ర బాబు, లోకేశ్ సారధ్యంలో ఏపీకి పెట్టు బడుల వరద పారుతోంద, వచ్చే నాలుగేళ్లలో రాష్ట్ర స్వరూపం పూర్తిగా మారిపో తుందని వెల్లడించారు. రాష్ట్ర ఆర్దిక వ్యవస్థ బలోపేతం కావడంతో పాటు యువతకు భారీగా ఉద్యోగులు రానున్నాయని తెలిపారు.



# ఇంటర్మీడియట్ విద్యను బలోపేతం చేయాలి



**వేద న్యూస్,రాజన్న సిరిసిల్ల:**

రాజన్న సిరిసిల్ల జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారిగా నూతనంగా పదవీ బాధ్యతలు స్వీకరించిన చెరుకు శరత్ కుమార్ ని తెలంగాణ గెజిటెడ్ జూనియర్ లెక్చరర్స్ అసోసియేషన్ 711 శాలువా బొకేతో ఘనంగా సన్మానించారు. ఈసందర్భంగా రాజన్న సిరిసిల్ల జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి చెరుకు శరత్ కుమార్ మాట్లాడుతూ ఇంటర్మీడియట్ విద్యను బలోపేతం చేయాలని, ఈ సంవత్సరం ఉత్తీర్ణత పెంచాలనీ, విద్యార్థుల సంఖ్యను పెంచాలని ,అదేవిధంగా లెక్చరర్లకు సంబం ధించిన సమస్యలు ఉన్నతాధికారులకు నివేదించి పరిష్కారం చేస్తానని అన్నారు. ఈ సత్కార కార్యక్రమంలో తెలంగాణ గెజిటెడ్ జూనియర్ లెక్చరర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు రేగుల లక్ష్మణ్, ప్రధాన కార్యదర్శి జెల్ల సుమన్ వర్కింగ్ ప్రెసిడెంట్ నీరటి విష్ణు ప్రసాద్, కార్యవర్గం లెక్చరర్లు పండుగ యాదగిరి, వాసరవేణి పర్శరాములు, బాలసాని ప్రవీణ్ కుమార్, వి.శ్రీనివాస్, పోగు సుధాకర్, మాడుగుల కృష్ణాకర్, కన్నం జీవన్ బాబు, పయ్యావుల తిరుపతి, భైరి భూమేశ్, భగత్ ప్రసాద్, పోలెపాక జగన్, దండు రమేష్, గోటేకార్ సుమన్ తదితరులు పాల్గొన్నారు.

# బీహార్ ఎన్నికల్లో ప్రజల అద్భుత తీర్పు

**వేద న్యూస్,బోయినిపల్లి:**



రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండలం భారతీయ జనతా పార్టీ బోయినిపల్లి మండల శాఖ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో టపాసులు పేల్చి స్వీట్లు పంపిణీ చేసి సంబరాలు చేసుకోవడం జరిగినది. ఈ సందర్భంగా మండల అధ్యక్షులు ఎడపల్లి పరశురామ్, మాట్లాడుతూ...దేశవ్యాప్తంగా ప్రధాని నరేంద్రమోడీ, సమర్థ నాయకత్వం, ఎన్డీయే పట్ల నిరంతరం పెరుగుతున్న ప్రజాదరణకు బీహార్ తీర్పు అద్దం పట్టింది. అభివృద్ధి, సంక్షేమంతో దేశాన్ని ముందుకు నడిపిస్తున్న ప్రధాని మోదీ,కే తమ మద్దతు అని బీహార్ ప్రజలు మరోసారి స్పష్టం చేశారు. వికసిత భారతం మాత్రమే లక్ష్యంగా ప్రధాని నరేంద్ర మోదీ, నాయకత్వంలో ముందుకు సాగుతున్న ఎన్డీఏ కూటమి బీహార్ ఎన్నికల్లో వరుసగా మరోమారు సాధించిన విజయం ప్రత్యేకమైనది. అనునిత్యం పార్టీ బలోపేతం కోసం కృషి చేస్తూ ఎన్నికల రణరంగంలో విజయవంతంగా పోరాడిన భారతీయ జనతా పార్టీ కార్యకర్తలకు, నాయకులకు నాశుభాకాంక్షలు తెలియజేస్తున్నాను అన్నారు. ఈకార్యక్రమంలో జిల్లా కౌన్సిల్ సభ్యులు ఉదారి నరసింహా చారి, మాజీ మండల అధ్యక్షుడు గుడి రవీందర్ రెడ్డి, సీనియర్ నాయకులు బొంగని అశోక్ గౌడ్, జువ్వెంతుల శ్రీనివాస్ రెడ్డి , కొన్నం శ్రీనివాస్ రెడ్డి , సారంపల్లి రాజు ,పాలోజు రాజేంద్రప్రసాద్, కళ్యాణ అనిల్, రాజూరి కిరణ్ ఇల్లందుల బాలయ్య, రమేష్ , రంజిత్,నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# విద్యార్థులకు బుక్స్,పండ్ల పంపిణీ

**వేద న్యూస్,గీసుకొండ:**



బాలల దినోత్సవం సందర్భంగా మండలములోని మచ్చాపూర్ గ్రామములోని ప్రభుత్వ పాఠశాలలో పూర్వ విద్యార్థి వేల్పుల సురేష్ అధ్వ ర్యంలో విద్యార్థులకు పండ్లు, నోట్ బుక్స్, పెన్నులు,పెన్సిల్ లను శుక్రవారం అందచేశారు. భారత దేశ తొలి ప్రధాని పండిట్ జవహర్ లాల్ నెహ్రూ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి ఉపాధ్యాయులు,విద్యార్థులతో కలసి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సంధర్భంగా సురేష్ మాట్లాడుతూ పదవ తరగతి చదువు తున్న విద్యార్థులు వార్షిక పరీక్షలలో 10/10 జిపిఎ సాధిస్తే ప్రోత్సాహకంగా ఐదు వేల రూపాయలు అందిస్తామన్నారు. ఈ కార్యక్రమములో ప్రధానోపాధ్యాయులు యస్. రవీందర్, కరుణ కుమారి,ఉపాధ్యాయులు ఉల్లి పద్మజ అన్నపూర్ణ, తిరుపతి, సంపత్, సౌందర్య,మర్రి విశ్వంత్,లక్క చందు,గణేష్ తదితరులు పాల్గొన్నారు.పాల్గొన్నారు.

# విద్యార్థులు జీవన నైపుణ్యాలు కూడా నేర్చుకోవాలి

**వేద న్యూస్, వరంగల్ టౌన్:**




వరంగల్ జిల్లాలోని అన్ని పాఠశాలల్లో స్ఫూర్తి కార్యక్రమంలో భాగంగా ఖిలా వరంగల్ మండలంలోని మామూనార్ నూర్ క్యాంపు జిల్లా పరిషత్ హై స్కూల్ యందు “”స్ఫూర్తి “” కార్యక్రమం నరసింహ రావు ప్రధానోపాధ్యాయులు అధ్యక్షతన జరిగింది. ముఖ్య అతిథిగా ప్రధాన వక్తగా వచ్చిన కే మల్లారెడ్డి విశ్రాంత ప్రధాన ఉపాధ్యాయులు, సీనియర్ సిటిజన్ వరంగల్ అధ్యక్షులు బాల బాలికలకు”” విలువలు జీవన నైపుణ్యాలు, ఆరోగ్యం, అనే అంశాల పై మాటాడుతూ... బాలికలు ప్రాతకాలమున లేసి, అమ్మ నాన్న ఇంటి పనుల లో సహాయపడి, చక్కగా స్నానం చేసి, అమ్మ పెట్టిన అన్నం తిని, వేలకు పాఠశాల వెళ్లాలని చెప్పారు. ఇంట్లో తమ పనులు తామే చేసుకోవాలి, వంట చేయడం రావాలి, తల్లీ తండ్రులను గౌరవించాలి నోబుల్ గ్రహీత రిచర్డ్ పెయిన్ కిల్లర్ చెప్పినట్టు ఉపాధ్యాయులు చెప్పిన పాఠములను విద్యార్థులు ఇంటివద్ద అమ్మ కు ప్రతి రోజు చెప్పితే ప్రతిభావంతులు అవుతారని చెప్పారు. అదేవిదంగా ఉపాధ్యా యులు చెప్పిన పాఠాలు చక్కగా విని, అంశాలు తిరిగి చెప్పేటట్టుగా తయారై, ఇంటికి వచ్చి అర్ధయుక్తంగా చదువుకొని, అట్టి పాఠాన్ని తిరిగి నోటికి రాసుకోవడం చేసుకోవాలని, తల్లి దండ్రులను, ఉపాధ్యాయులను దైవ స్వరూపాలుగా భావించి, వారిని గౌరవిస్తూ,వారు చెప్పే విషయాలను ఆచరించి అమలు చేసుకోవాలని బాల బాలికలకు చెప్పారు. ఈ కార్యక్రమంలో నర్సింహా రావు హెచ్ ఎం , గోవింద్ సీనియర్ ఉపాధ్యాయులు, ఉపాధ్యాయ బృందం, సీనియర్ సిటిజన్ జిల్లా సభ్యులు ఏ రాజేంద్ర ప్రసాద్ పాల్గొన్నారు.

Edited, Printed, Published and Owned by Lingabatthini Krishna Printed at Bhavani Enterprises, H.No 16-6-198/B, Perukawada, Warangal, 506002, Telangana State. Published at H.No. 17-3-180, Near Rama Swamy Temple, Warangal Dist, 506002 Telangana State. Editor : Lingabatthini Krishna, Phone : 9701923260. e-Mail : vedhanews22@gmail.com. RNI No : TELTEL/2022/83073

వేద న్యూస్

శనివారం నవంబర్ 15, 2025

# ఘనంగా బాలల దినోత్సవ వేడుకలు



**వేద న్యూస్, మడికొండ :**

లయన్స్ క్లబ్ ఆఫ్ మడికొండ వారి సౌజన్యంతో ధర్మసాగర్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు ప్రతిభాపాట పోటీలు నిర్వహిం చారు. పాఠశాల ఇన్చార్జి ప్రధానో పాధ్యాయులు ధర్మ ప్రకాష్ అధ్యక్షతన జరిగిన ముగింపు సమావేశంలో, లైన్స్ క్లబ్ ఆఫ్ మడికొండ అధ్యక్షులు లక్ష్మీ మనోహర స్వామి మాట్లాడుతూ పాఠశాల అనేది సమాజానికి ప్రతిరూపం సమాజం లో జరిగే ప్రతి కృత్యం ప్రత్యక్షంగా పరోక్షంగా పాఠ శాలతో అనుసంధానం అవుతుందన్నారు ఈ సందర్భంగా నిర్వ హించిన వ్యాసరచన పోటీలో హరి నిమిత్త, అంజద్ వకృతం పోటీలో కార్తీక్, మనోజ్, మధుప్రియ ,గణితం క్విజ్ లో రిత్విక బృందం, సైన్స్ క్విజ్ లో బాల మనీ బృందం లకు ఈ పాఠశాల పూర్వ విద్యార్థులు బహు మతులు అందజేశారు. క్లబ్ సభ్యులు డాక్టర్ స్వామి పాఠశాల అభివృద్ధి కోసం 2000 రూపాయలు అందజేశారు. ఈ కార్యక్రమ ంలో ఉపాధ్యాయులు కవిత ,సురేష్, పద్మజ, రాజమ్మ, కిరణ్మయి, రామకృష్ణ పాల్గొన్నారు.

# డిగ్రీ పరీక్షలను వాయిదా వేయాలని వీసీకి వినతి




**వేద న్యూస్,కేయూ:**

కేయూ పరిధిలోని నవంబర్ 18 నుంచి నిర్వహించే 1,3,5 వ, డిగ్రీ సెమిస్టర్ పరీక్షలను వాయిదా వేయాలని కోరుతూ కేయూ రిసర్చ్ స్కాలర్స్ నాయకులు పరిపాలన భవనంలోని విసి ప్రతాపరెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా డి.తిరుపతి మాట్లాడుతూ కేయూ పరిధిలోని డిగ్రీ విద్యార్థులకు ఇంకా సిలబస్ పూర్తి కాలేదని, సిలబస్ పూర్తికాక ముందే పరీక్షలు నిర్వహిస్తే ఎక్కువ మంది విద్యా ర్థులు ఫెయిల్ అయితారని దాంతో ఉత్తీర్ణత శాతం పడిపోతుందని, సెలబస్ పూర్తిగా అయితేనే డిగ్రీ పరీక్షలు నిర్వ హించాలని, అప్పటి వరకు కొన్ని రోజులు పరీక్షలు వాయిదా వేయాలని, ఇప్పటికే ప్రైవేటు విద్యా సంస్థల యాజమా న్యాలు ఫీజుల కోసం బంద్ నిర్వహించడం, వర్షాలతో తరగతులు జరగకపోవడం తో సిలబస్ పూర్తి కాలేదని, పరీక్షలకు విద్యా ర్థులు ప్రిపేర్ అవడం కోసం కొంత కాలం డిగ్రీ సెమిస్టర్ పరీక్షలు వాయిదా వెయ్యాలని డిమాండ్ చేశారు .వీసిని కలిసిన వారిలో కేయూ రీసర్చ్ స్కాలర్స్ నేతలు బోస్కో నాగరాజ్, ఏ.సూర్య కిరణ్, విద్యార్థి సంఘ నేతలు రోనాల్డ్, బి.శేఖర్ లు పాల్గొన్నారు.

## పద్మశాలీ కార్తీక వనభోజనాలను

# విజయవంతం చేయాలి



**వేద న్యూస్, వరంగల్ :**

వరంగల్ పద్మశాలీ సంఘం ఆధ్వర్యంలో ఈనెల 16న (ఆదివారం) ఖిలావరంగల్ సమీపం లోని చింతల్ వాకింగ్ మైదానంలో నిర్వహిస్తున్న పద్మశాలీ కార్తీక మాస వనభోజన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వరంగల్ పద్మశాలి యువజన సంఘం అధ్యక్షులు బేతి అశోక్ బాబు పిలుపునిచ్చారు. శుక్రవారం అశోక్ బాబు అధ్యక్షతన కాశిబుగ్గలోని ప్రైవేటు పంక్షన్ హాల్‌లో జరిగిన సమావేశంలో మాట్లాడుతూ గత ఏడు సంవత్సరాల నుండి పద్మశాలీ కార్తీక మాస వనభోజన కార్యక్రమాన్ని జరుపుకుంటున్నామన్నారు. ఈ కార్యక్రమం లో గణపతి, శివ, ఉసిరి చెట్టుకు పూజా కార్యక్రమంతో పాటు మార్కండేయుని పఠనం ఉంటుందన్నారు. అనంతరం సంస్కృతి కార్యక్రమాలు, ముఖ్య అతిథుల ప్రసంగాలు, సన్మానం కార్యక్రమాలు ఉంటాయన్నారు. పద్మశాలి కుల బాంధవులు, డాక్టర్స్, ప్రొఫెసర్లు, లాయర్లు, ఇంజనీర్స్, ప్రభుత్వ అధికారులు, వ్యాపారస్తులు, చేనేత కార్మికులు, చేనేత సంఘాలు, కుల బంధువులు కుటుంబ సమేతంగా జిల్లా నలుమూలల నుంచి వేలాది మందిగా తరలి వచ్చి పద్మశాలీల ఐక్యత చాటాలని కోరారు. సాయంత్రం ఐదు గంటలకు జరిగే దీపోత్సవంతో కార్యక్రమం ముగుస్తుందన్నారు. ఈసమావేశంలో జిల్లా అధ్యక్షులు డాక్టర్ ఆడెపు రవీందర్, కో ఆర్డినేటర్ వడ్నాల నరేందర్, పద్మశాలీ సంఘాల నాయకులు కుసుమ సతీష్, డీఎస్.మూర్తి, గోరంటల రాజు, వి.సూర్యనారాయణ, ఎన్ .చందర్‌బాబు, బి.శ్యామ్, యం. యెల్లయ్య, బి.శ్రీనివాస్, కె.క్రాంతికుమార్, ఎ.వెంకటేష్, గోరంటల మనోహర్, కె.సంగీత్, జి. కామేశ్వర్, బి.మురళీకృష్ణ, రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా బాలల దినోత్సవం

**వేద న్యూస్, ఎల్కతుర్తి:**



ఎల్కతుర్తి మండల పరిధి, లోని చింతలపల్లి అంగన్‌వాడీ కేంద్రంలో శుక్రవారం ఘనంగా బాలల దినోత్సవం నిర్వహించారు. అంగన్ వాడీ టీచర్ సుకినె మాలతి భారత తొలి ప్రధాని పండిట్ జవహార్ లాల్ నెహ్రూ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. పిల్లలు, వారి తల్లిదండ్రులతో కలిసి అంగన్ వాడీ కేంద్రంలో సంబురాలు నిర్వహించారు బెలూన్స్‌తో పిల్లలు హాయిగా కేరింతలు కొట్టా లరు. బాలల దినోత్సవంలో అంగన్ వాడీ టీచర్ మాలతి, పిల్లలు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# అభివృద్ధి పనులు త్వరితగతిన పూర్తి చేయాలి

**- ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్**



**వేద న్యూస్,రాజన్న సిరిసిల్ల:**

రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జనరల్ హాస్పిటల్ చేపట్టిన అభివృద్ధి పనులు త్వరితగతిన పూర్తి చేయాలని ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. ప్రభుత్వ జనరల్ హాస్పిటల్ (జీజీహెచ్)పై జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలోని కాన్ఫరెన్స్ హాల్ లో శుక్రవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ముందుగా ప్రభుత్వ జనరల్ హాస్పిటల్ రోజూ ఓపీ, అందిస్తున్న వైద్య సేవలపై ఆరా తీశారు.వివిధ వార్డుల్లో రూఫ్ లీకేజీకి మరమ్మత్తు పనులు, పోస్ట్ ఆపరేటివ్ వార్డు ఆధునీకరణ, పెయింటింగ్, ఏసీ, మరుగుదొడ్ల మరమ్మత్తు, మెష్ డోర్స్ ఏర్పాటు, మెటర్నిటీ వార్డులోని ఓపీ వద్ద పెయింటింగ్, మెష్ డోర్స్ ఏర్పాటు పనులు త్వరితగతిన పూర్తి చేయాలని ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు.ఇంకా ఔట్ పేషెంట్ మేల్ వార్డు మందులు తీసుకునే వద్ద షెడ్ ఏర్పాటు, అదనంగా నల్లా కనెక్షన్లు, ఆక్సిజన్ స్టోరేజ్ గదిలో పలు అభివృద్ధి పై సమీక్షించారు.ఈ సందర్భంగా ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడారు. టీజీఎంఎస్ఐడీసీ ఆధ్వర్యంలో ఆయా అభివృద్ధి పనులను పూర్తి చేయాలని ఆదేశించారు. ఖాళీగా ఉన్న గైనకాలజిస్ట్ పోస్టులను భర్తీ చేయాలని సూచించారు.రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో అందిస్తున్న సేవలపై ఆరా తీశారు. సభ్యత్వ నమోదు పెంచాలని, వైద్యులు, సిబ్బంది, ఆయా శాఖల అధికారులతో నమోదు చేయాలని సూచించారు. ఓసమీక్షలో జీ జీ హెచ్ సూపరిండెంట్ డాక్టర్ ప్రవీణ్ కుమార్, ప్రభుత్వ వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ రాజేశ్వరి, డిప్యూటీ సూపరిండెంట్ డాక్టర్ చికోటి సంతోష్ కుమార్, డీఎంహెచ్ఓ డాక్టర్ రజిత, డీసీ హెచ్ ఎస్ డాక్టర్ పెంచలయ్య, వైద్యులు ఆవాస్ గౌరీ, ఎం లక్ష్మీనారాయణ, సుగుణ ప్రసాద్, ఐఎంఎ ప్రెసిడెంట్ శోభారాణి, ఆర్ ఎం ఓ డాక్టర్ కపిల్ సాయి, లయన్స్ క్లబ్ బాధ్యులు నాగుల సంతోష్, రెడ్ క్రాస్ బాధ్యులు వేణు, టీజీఎంఎస్ఐడీసీ ఈఈ విశ్వ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# బాలల దినోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న ప్రభుత్వ విప్



**వేద న్యూస్, పార్వతీపురం మన్యం జిల్లా:**

నేటి బాలలే రేపటి పౌరులు అని ప్రభుత్వ విప్ మరియు కురుపాం శాసనసభ్యురాలు తోయక జగదీశ్వరి అన్నారు. శుక్రవారం నాడు గుమ్మ లక్ష్మీపురం మండల కేంద్రంలో కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయంలో జవహర్ లాల్ నెహ్రూ జయంతి సందర్భంగా జరుపుకొనే జాతీయ బాలల దినోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్ కురుపాం ఎమ్మెల్యే తోయక జగదీశ్వరి పాల్గొన్నారు. ముందుగా జవహర్ లాల్ నెహ్రూ చిత్రపటానికి పూల మాల వేశారు. నెహ్రూ గారి జయంతి సందర్భంగా విద్యార్థినిలు సమక్షంలో కేక్ కట్ చేసి విద్యార్థినిలకు తినిపించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాటాడుతూ నేటి బాలలే రేపటి పౌరులని మీరు చక్కగా చదువుకొని ఉన్నత స్థాయికి ఎదగాలని, పాఠశాలకి, ఉపాధ్యాయులకు మంచి పేరు తీసుకురావాలని అన్నారు. గత సంవత్సరం సాధించిన పదవ తరగతి ఫలితాలు వలన మన రాష్ట్రంలో మన విద్యాలయానికి, మన మండలానికి మంచి పేరు రావడం జరిగింది అని, ముఖ్యమంత్రి చేతుల మీదగా అవార్డు కూడా తీసుకోవడం జరిగిందని వివరిస్తూ ఇంత మంచి పేరు రావడానికి గల కారణమైన మన మండల విద్యాశాఖ అధికారి మరియు పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులకు అభినందనలు తెలియజేసారు. పదో తరగతి విద్యార్థులు చక్కగా చదువుకొని మంచి ఉత్తీర్ణత సాధించాలని అన్నారు. అనంతరం విద్యార్థులకు నోటుబుక్స్, పెన్నులు, వాటర్ బాటిల్స్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెటింగ్ కమిటీ చైర్ పర్సన్ కద్రక కళావతి, నియోజకవర్గ మహిళా కార్యదర్శి వెంపటాపు భారతి, మండల విద్యాశాఖ అధికారి చంద్రశేఖర రావు, నాయకులు నీలకంఠం, సుబ్బలక్ష్మి, శంకర్, ఆనంద్, రామారావు, మనోహర్, లోవరాజు, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# జర్నలిజంలో ఎం.ఎస్ ఆచార్య సేవలు మరువలేనివి




**వేద న్యూస్, కేయూ క్యాంపస్:**

జనధర్ముడు ఎం.ఎస్ ఆచార్య 7వ స్మారకోపన్యాసం శుక్రవారం నాడు కేయూ సెనేట్ హాల్లో కేయూ విసి ఆచార్య కే. ప్రతాప్ రెడ్డి అధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి ప్రధాన వక్తగా న్యూఢిల్లీ ఆంధ్రజ్యోతి అసోసియేట్ ఎడిటర్ ఎ. కృష్ణారావు షిఫ్టింగ్ స్టాండర్డ్స్ ఇన్ జర్నలిజం అండ్ లిటరేచర్ అనే అంశంపై ప్రసంగిస్తూ వార్తకు రంగు, రుచి, వాసన కాదు, వాస్తవికత ఉండాలని వారు స్పష్టం చేశారు. జర్నలిస్టుకు జర్నలిజంపై ప్రధాన ఆసక్తిని కలిగి ఉండాలనీ, సమాజంపై పూర్తి అవగాహనతో పాటు భాషపై పట్టు తప్పనిసరిగా అవసరమని పేర్కొన్నారు. తెలుగు జర్నలిజంలో ఎం.ఎస్. ఆచార్య సేవలు మరువలేనివని కొనియాడారు. సమాజ స్పందనతో రాసే రచనే సాహిత్యమని, అనేక మంది జర్నలిస్టులను తీర్చిదిద్దిన ఘనత జనధర్మ, వరంగల్ వాణి లాంటి పత్రికలకు దక్కుతుందన్నారు. భారతీయ ఇతిహాసాలు కేవలం మత గ్రంథాలు మాత్రమే కాక, మన సంస్కృతిలో కలిసిపోయిన విలువలని గుర్తుచేశారు. స్వాతంత్రోద్యమం, నిజాం వ్యతిరేక పోరాటంలో కాకతీయ యూనివర్సిటీ, కే.ఎం.సి., ఆర్.ఈ.సి, రైల్వే కోచ్ ఫ్యాక్టరీల సాధనలో ఆచార్య పత్రికలు ప్రముఖ పాత్ర పోషించాయని పేర్కొన్నారు. ప్రశ్నించే సంస్కృతినే మన గ్రంథాలు నేర్పాయని, ప్రజాస్వామ్య సుస్థిరతకు పత్రికలు ప్రధాన సాధనాలని అన్నారు. జర్నలిస్టు తటస్థతతో వ్యవహరించాలని సలహా ఇచ్చారు. సోషల్ మీడియా ప్రభావంతో సత్యం, అసత్యం ల తేడా మసకబారిందని, అసత్య ప్రచారం పెరిగిందని ఆందోళన వ్యక్తం చేశారు. మతాన్ని, దేవుణ్ణి దుర్వినియోగం చేసే పరిస్థితులు కనిపిస్తున్నాయన్నారు. నేటి యువతరం వ్యవస్థలోని దుర్మార్గం, వివక్షను ప్రశ్నించే చైతన్యం పెంపొందించుకోవాలని పిలుపునిచ్చారు. భారత రాజ్యాంగ శిల్పి డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఎన్నో విఘ్నాలను అధిగమించి చూపిన మార్గమే నేటికీ మార్గదర్శకమని గుర్తుచేశారు. సభకు అధ్యక్షత వహించిన వైస్ చాన్సలర్ ఆచార్య కే. ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ కష్టకాలంలోనూ జర్నలిజం బాధ్యతలను నిర్వర్తించిన గొప్ప వ్యక్తి ఎం.ఎస్. ఆచార్య అని పేర్కొన్నారు. మంచి జర్నలిజం సమాజ అభివృద్ధికి దోహదపడుతున్నా, కొంతమంది జర్నలిజం పేరిట చేస్తున్న బ్లాక్ మెయిల్, దోపిడీ యువతపై ప్రతికూల ప్రభావం చూపుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య వి. రామచంద్రం ప్రధాన వక్త ఎ. కృష్ణారావును సభకు పరిచయం చేశారు. విశ్రాంత ఇంగ్లీషు విభాగ ఆచార్య ఎం. రాజగోపాల చారి ఎం.ఎస్. ఆచార్య ఎండోమెంట్ ట్రస్ట్ వివరాలు తెలియజేశారు. పూర్వ సెంట్రల్ ఇన్ఫర్మేషన్ కమిషనర్ ఆచార్య ఎం. శ్రీధరాచార్యులు ఎం.ఎస్. ఆచార్య ఫౌండేషన్ కార్యకలాపాలను వివరించారు. ఈ కార్యక్రమానికి బోధనా, బోధనేతర సిబ్బంది, పరిశోధకులు, విద్యార్థులు, విశ్రాంత ఉద్యోగులు, జర్నలిజం విభాగం అధ్యాపకులు విద్యార్థులు హాజరయ్యారు. ప్రారంభంలో ఎం.ఎస్. ఆచార్య చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. అనంతరం ఆంధ్రజ్యోతి అసోసియేట్ ఎడిటర్ ఎ. కృష్ణారావును శాలువా, జ్ఞాపికలతో సన్మానించారు.

# ఘనంగా బాలల దినోత్సవ వేడుకలు

**వేద న్యూస్, చిన్న చింతకుంట :**

చిన్న చింతకుంట మండల కేంద్రంలోని సాందీపని ప్రాథమిక పాఠశాలలో శుక్రవారం ఘనంగా బాలల దినోత్సవం నిర్వహించారు. పాఠశాల కరస్పాండెంట్ కాంతయ్య, ప్రధానోపాధ్యాయులు కృష్ణయ్య జవహర్ లాల్ నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. బాలల దినోత్సవం యొక్క ప్రాధాన్యతను విద్యార్థులకు తెలియజేశారు. చిన్నారుల ఆటపాటలు అందరిని ఆకట్టుకున్నాయి.



వేద న్యూస్

శనివారం నవంబర్ 15, 2025

# నవ భారతానికి పునాదులు వేసింది నెహ్రూ

**వేద న్యూస్, హన్మకొండ:**

జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నాయిని రాజేందర్ రెడ్డి ఆదేశానుసారం శుక్రవారం హన్మకొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో భారత దేశ మొట్ట మొదటి ప్రధాన మంత్రి స్వర్గీయ పండిట్ జవహర్ లాల్ నెహ్రూ జయంతిని పురస్కరించుకొని పండిట్ జవహర్ లాల్ నెహ్రూ చిత్ర పటానికి టిపిసిసి ప్రధాన కార్యదర్శి ఈ.వి. శ్రీనివాస్ రావు పూల మాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఈ.వి శ్రీనివాస్ రావు మాట్లాడుతూ భారత దేశంలో నవ భారతానికి పునాదులు వేసి ఈనాడు ప్రపంచ దేశాల్లో గొప్ప ప్రజా స్వామిక దేశంగా అభివృద్ధి చెందుతున్న దేశంగా నిలబడిందంటే అది నెహ్రూ వల్లనే సాధ్యం అయిందన్నారు. నెహ్రూ ముందు చూపుతో ప్రజలందరికి వైజ్ఞానిక దృక్పతంతో ఏర్పాటు చేయడం వల్లనే భారత దేశం ఈ స్థాయికి వచ్చిందన్నారు. పంచవర్ష ప్రణాళికలను రూపొం దించి పారిశ్రామిక వ్యవసాయ రంగాలను పటిష్టం చేసారని, భూ పంపిణి విధానాన్ని అమలు చేసారు. దేశంలో సాగు నీటి ప్రాజెక్టులు, నీటి పారుదల లకు కాలువలు త్రవ్వించడం, ఆనకట్టలు కట్టించిన నెహ్రూ చేసిన కృషిని మరువలేమన్నారు. భారత దేశానికి నెహ్రూ ప్రధాన మంత్రి అయ్యాక భారత దేశం ప్రపంచ దేశాలతో పోటీ పడే విధంగా నిలబ ఓడిందని తెలిపారు. నెహ్రూ కుటుంబం తమ జీవితాలను దేశ ప్రజలకు అంకితమిచ్చారు. ఆశయ సాధనకు కాంగ్రెస్ పార్టీ శ్రేణులు కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కార్పోరేషన్ ఫ్లోర్ లీడర్ తోట వేంకటేశ్వర్లు, హన్మకొండ జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్య క్షులు బంక సరళ, ఎస్.సి డిపార్ట్మెంట్ జిల్లా అధ్యక్షులు డాక్టర్ పెరు మాండ్ల రామకృష్ణ, మార్క విజయ్ కుమార్ గౌడ్, బంక సంపత్ యాదవ్, డివిజన్ అధ్యక్షులు, అనుబంధ సంఘాల అధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మరియు కాంగ్రెస్ పార్టీ శ్రేణులు పాల్గొ న్నారు.



# వరి ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

**వేద న్యూస్, వరంగల్ :**

రాయపర్తి మండల కేంద్రంలో ఐకెపి, పిఎసిఎస్, పెరికేడు గ్రామంలో ఐకెపి ఆధ్వర్యంలో నిర్వహించే ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని. అదేవిధంగా పర్వతగిరి మండలంలోని అన్నారం గ్రామంలో, రావూరు గ్రామాల్లో నిర్వహిస్తున్న ధాన్యం కొనుగోలు కేంద్రాలను కలెక్టర్ పరిశీలించి సమర్థ నిర్వహణకు నిర్వాహకులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా రావూరు కొనుగోలు కేంద్రం అనుకూలంగా లేనట్టు గమనించిన కలెక్టర్ వెంటనే ఈ కేంద్రాన్ని వేరే ప్రదేశంలోకి మార్చాలని ఆదేశించారు. ధాన్యం తడవకుండా టార్పాలిన్లు అందు బాటులో ఉంచుకోవాలని అన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చేయాలని నిర్వాహకులకు ఆదేశించారు. కొనుగోలు కేంద్రాల్లో రైతులను వద్ద నుండి కొనుగోలు చేసిన వరి ధాన్యాన్ని వెంటనే రైస్ మిల్లులకు తరలించాలన్నారు. కొనుగోలు చేసిన ధాన్యాన్ని ట్యాబ్ లో నమోదు చేసి వెంటనే లారీల ద్వారా మిల్లులకి తరలించాలన్నారు. ఇప్పటివరకు ఎంత ధాన్యం కొనుగోలు చేశారని అడిగి తెలుసుకున్నారు. తేమా శాతం చెక్ చేయాలని, ప్రతిరోజు సంబంధిత అధికారులు, మండల అధికారులు కేంద్రాలను పర్యవేక్షించాలన్నారు. కొనుగోలు చేసిన ధాన్యం వివరాలు ట్యాబ్ ఎంట్రీలు పెండింగ్ ఉంచకుండా ఎప్పటికప్పుడు పూర్తి చేయాలన్నారు. ప్రభుత్వం రైతులు పండించిన పంటకు గిట్టుబాటు ధరను అందిస్తూ ఏ గ్రేడ్ ధాన్యం క్వింటాలుకు 2389 రూపాయలు, సాధారణ రకానికి 2369 రూపాయలు చొప్పున మద్దతు ధర చెల్లించడంతోపాటు సన్న రకానికి అదనంగా 500 రూపాయలు అందించడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. కలెక్టర్ వెంట జిల్లా పరిషత్ సీఈవో, ఇంచార్జ్ డిఆర్డిఓ రామిరెడ్డి, జిల్లా వ్యవసాయ అధికారి అనురాధ, సివిల్ సప్లై డిఎం సంధ్యారాణి, జిల్లా హార్టికల్చర్ అధికారి శ్రీనివాసరావు కేంద్రాల నిర్వహకులు రైతులు తదితరులు పాల్గొన్నారు.



# సర్కారీ భూమి అక్రమం..?

- అధికారుల పనితీరుకు నిదర్శనం..?
- రంగదాంపల్లి (మిట్టపల్లి) సర్వే నంబర్ 968 ప్రభుత్వ భూమి లో భవనం నిర్మాణం
- పట్టా ఇచ్చారా లేదా ప్రొసిడింగ్ ఉన్నట్టా లేనట్టా అని ప్రశ్నలు
- ప్రజల ప్రశ్నలకు అధికారులు మూగవేశం ఎందుకు..?
- అసలు ఆ వర్గ సంఘం అక్రమమా.. సక్రమమా..?



**వేద న్యూస్, సిద్దిపేట :**

సర్కారీ భూమిపై నిర్మాణం జరిగితే చర్యలు తీసుకోవాలని చట్టం చెబుతుంటే, అదే చట్టాన్ని కాపాడాల్సిన అధికారులు కళ్లుమూసి కూర్చున్న దృశ్యం సిద్దిపేటలో కనిపిస్తోంది. రంగదాంపల్లి(మిట్టపల్లి) గ్రామ పరిధిలోని సర్వే నంబర్ 968 ప్రభుత్వ భూమిలో నిర్మించబడిన భవనం చుట్టూ అనుమానాల మబ్బులు కమ్ముకున్నాయి. స్థానిక ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదులపై విచారణ జరగాల్సిన మున్సిపల్ అధికారులు, రెవెన్యూ శాఖ అధికారులు మాత్రం మౌనమే మంత్రంగా మార్చుకున్నారు. ఈ భవనానికి పట్టా ఇచ్చారా లేదా అన్న ప్రశ్నకు అధికారులు సమాధానం చెప్పకపోవడంతో ప్రజల్లో మరింత అనుమానాలు రేకెత్తిస్తోంది. ప్రభుత్వ భూమిని ఎవరి అనుమతితో ఆక్రమించారు..? నిర్మాణ అనుమతులు ఎక్కడి నుండి పొందారు..? 2007-08 లో పట్టా ఉందని ఓ వర్గ సంక్షేమ సంఘం నాయకుల వాదన ఐతే మరి వివరాలు ఎందుకు అందించడం లేదు. అసలు రెవెన్యూ అధికారులు ప్రొసీడింగ్ కానీ పట్టా కానీ ఇస్తే ఆదారాలు చూపించడంలో ఎందుకు తడబడుతున్నారు. నిర్లక్ష్యం ఎందుకు వహిస్తున్నారు. అసలు అధికారికంగా ఉన్నట్టా లేనట్టా అనే కోణంలో ఆలోచిస్తే లేనట్టే అనే అనుమానాలు రేకేతిస్తున్నాయి. అంతే కాకుండా గత 9 సంవత్సరాలుగా మున్సిపల్ అధికారులకు తగిన పత్రాలు చూపించి అనుమతి ఎందుకు తీసుకోలేదు. ఇంతవరకు సంగం మునిసిపల్ పన్నును ఎందుకు కట్టడం లేదు. ఇన్ని సంవత్సరాలుగా మున్సిపల్ మరియు రెవెన్యూ అధికారులు ఎందుకు మౌనంగా ఉన్నారు. మున్సిపల్ కమిషనర్ ఎందుకు స్పందించడం లేదు..? అధికారులకు ఎంతెంత మూడుపూలు ముట్టాయో అనే ప్రశ్నలకు సమాధానం లేకపోవడం ఆశ్చర్యకరం. రెవెన్యూ శాఖ మరియు మున్సిపల్ అధికారులు ఒకరినొకరు చూపించుకుంటూ బాధ్యత తప్పించుకుంటున్న పరిస్థితి నెలకొంది. ప్రజల కళ్లముందే సర్కారీ భూమి బీభత్సం జరిగితే, ఆ భూమిని రక్షించాల్సిన యంత్రాంగం మౌనంగా ఎందుకు ఉంది..? అని స్థానికులు ప్రశ్నిస్తున్నారు.

**ప్రజల డిమాండ్**

ప్రభుత్వ భూమిని ఆక్రమించిన వారిపై తక్షణ చర్యలు తీసుకోవాలని భవనానికి సంబంధించి పట్టా వివరాలు ప్రజల ముందు ఉంచాలి. మౌనంగా ఉండే అధికారులపై ఉన్నతాధికారులు విచారణ జరపాలి" అని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

**మున్సిపల్ మౌనం.. రెవెన్యూ రహస్యం..!**

సర్వే నంబర్ 968 భూమి ప్రభుత్వదని స్పష్టమైన రికార్డులు ఉండగా, ఎవరి ఆధారంగా నిర్మాణం జరిగింది..? దీనిపై మున్సిపల్ కమిషనర్ ని వివరణ కోరే ప్రయత్నం చేయగా కార్యాలయంలో అందుబాటులో లేకపోవడంతో ఫోన్లో సంప్రదించే ప్రయత్నం చేయగా స్పందించని మున్సిపల్ కమిషనర్, ఆర్ఐ ని వివరణ కోరగా ఇచ్చిన నోటీసులకి వివరణ ఇవ్వడం లేదు నేనేం చేయాలి అంటూ నిర్లక్ష్యం సమాధానం ఇచ్చి తప్పించుకునే ప్రయత్నం చేస్తున్నాడు. తీరా చుస్తే కొద్దీ రోజుల కిందట కేవలం రెండు సంవత్సరాల పన్ను మాత్రమే విధించినట్టు సమాచారం. మరి సామాన్యులకు కూడా ఇలాగే ఏడు సంవత్సరాల పన్నును మాఫీ చేస్తారా. లేక బడా బాబులకేనా అంటూ ఎంతెంత ముడుపులు తీసుకోని రెండు సంవత్సరాల పన్నును విధించారు. అసలు మున్సిపల్ నిబంధనల ప్రకారం ఎంత పన్ను వాసులు చేయాలి. మరి ఇంత తక్కువ ఎందుకు వేశారు. దీని వెనుక అధికారుల చేతులు తడిపారా అనే అనుమానాలు ప్రజల్లో వ్యక్త మవుతున్నాయి. లేకుంటే నిజాయతీగా అధికారులు ఉంటే మున్సిపల్ అధికారులు నోటీసులు ఇవ్వకపోవడం వెనుక ఏదైనా "ప్రత్యేక ప్రేమ" ఉందా..? లేక ఇంతే సంగతులు అని చేతులు దులుపుకుంటారా. అదే సామాన్య ప్రజలకు ఇలాగే పన్ను మాఫీ ఎందుకు చేయరు అంటూ ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

# చెత్త పరిమాణం తగ్గించేలా చర్యలు

**- కమిషనర్ చాహత్ బాజ్ పాయ్**

**వేద న్యూస్, వరంగల్:**




రామ్ పూర్ డంప్ యార్డ్ కు చేరే చెత్త పరిమాణం తగ్గించేలా చర్యలు చేపట్టాల్సిన అవసరం ఉందని బల్దియా కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ అభిప్రాయ పడ్డారు. శుక్రవారం బల్దియా ప్రధాన కార్యాలయం లోని కౌన్సి ల్ హాల్ లో సానిటరీ ఇన్స్పెక్టర్ లు జవాన్ లతో ఏర్పా టు చేసిన సమావేశం లో కమిషనర్ పాల్గొని సమర్థ వంతంగా చేపట్టుటకు తగు సూచ నలు చేశారు ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ స్వచ్ఛ ఆటో లకు రూట్ ఆప్టిమై జేషన్ చేసినందున జవాన్ లు సానిటరీ ఇన్స్పె క్టర్లు వారికి కేటాయించిన వార్డులలో గల గృహాల నుండి చెత్తను సేకరించి ఆటో లకు అంద జేసేలా చూడాలని 95 శాతం కంటే ఎక్కువ గా చెత్త సేకరణ కు సంబం ధించి రోజు వారి ఎక్విటెన్స్ రిపోర్ట్ ఉండా లని, ప్రతి ఒక పారిశుధ్య సిబ్బందికి 300- 350 గృహాలను కేటాయించి వాటి నుండి చెత్త వచ్చే విధంగా చూడడం తో పాటు వారికి కేటాయించిన ఏరియా లో పెరిగిన పొదలను తొలగించాలని ప్రస్తుతం బయో కంపోస్ట్ యూనిట్లు వచ్చాయని బయో మిత నైజేషన్ ప్లాంట్ రాబోతుందని విండ్రో కాం పోస్ట్ యూనిట్లు ప్రారంభిస్తున్నామని అందు వల్ల సోర్స్ సెగ్రిగేషన్ (తడి పొడి చెత్తను వేరు చేయడం) మొద లు పెట్టాలని, ప్రతి స్వచ్ఛ ఆటోకు వేరుగా తడి పొడి చెత్త ఛాంబర్ లు ఉండేలా చూడాలని ఈ ప్రక్రియను మొదటి ప్రయత్నం గా ప్రారం భించామని ఇందు కోసం తడి చెత్త సేకరణ కు వీలుగా 20 లీటర్ల సామర్థ్యం గల బిన్ ను ఆటోలో ఏ ర్పాటు చేయాలని నగరంలో వర్నరబుల్ గార్బేజ్ పాయింట్లు లేకుండా ఉండా లం టే ఇందుకు సంబంధించిన కమర్షియల్, రెసిడెన్షియల్, హొటల్స్ బార్లు రెస్టారెంట్లు లకు సంబంధించిన కమర్షియల్ చెత్త సేక రణ చేయడంతో పాటు వాటికి ఛార్జీ లు నిర్ణ యించాలని ట్రేడ్ లైసెన్సుల కలెక్షన్ రెగ్యు లర్ గా జరిగేలా విధంగా చూడాలని రాం పూర్ డంప్ యార్డుకు కు చేరే చెత్త పరిమా ణం తగ్గించబడాలని చెత్త కంపోస్ట్ గా మారాలని, పొడి చెత్త రీసైకిల్ కావాలని సింగిల్ యూజ్ ప్లాస్టిక్ పూర్తి స్థాయి లో నిషేధించబడాలని ఈ సందర్భంగా కమిషనర్ అన్నారు. ఈ కార్య క్రమంలో సి ఎంహెచ్ఓ డా. రాజారెడ్డి, ఎం హెచ్ ఓ డా.రాజేష్, సానిటరీ సూపర్ వైజర్ లు నరేందర్ , గోల్కొండ శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# వినాయకుడి ఆకారంలో మఱ్ఱి చెట్టు

**వేద న్యూస్, మెట్ పల్లి:**

మెట్ పల్లి మండలం మేడిపల్లి గ్రామ శివారులో శ్రీ వెంకటేశ్వర గుడి ఆవరణలో గుడి దర్శనానికి వచ్చిన బెజ్జారపు నాగరాజు అనే భక్తుడికి, మర్రిచెట్టు లో వినాయకుడి ఆకారంలో కనబడింది. వెంటనే గుడి ప్రధాన అర్చకులు కిషోర్ కి తెలియజేశారు. గుడికి వచ్చే భక్తులను అర్చర్యానికి గురి చేస్తుంది.



# తిరుమల శ్రీవారిని దర్శించుకున్న అంజలి

**వేద న్యూస్, డెస్క్:**



కలియుగ దైవం తిరుమల శ్రీవారిని నటి అంజలి, నటుడు శ్రీనివాస్ రెడ్డి దర్శించుకున్నారు. గురువారం ఉదయం వీఐపీ బ్రేక్ దర్శన సమయంలో వీరిద్దరూ కలిసి స్వామివారి దివ్య దర్శనంలో పాల్గొన్నారు. దర్శనం పూర్తయిన తర్వాత రంగనాయకుల మండపంలో పండితులు వారికి ఆశీర్వచనాలు అందించి స్వామివారి పవిత్ర తీర్థం ప్రసాదాలు సమర్పించారు. 'గీతాంజలి', 'గీతాంజలి మళ్లీ వచ్చింది' వంటి సూపర్‌హిట్ చిత్రాలతో నటి అంజలి, నటుడు శ్రీనివాస్‌రెడ్డి ప్రేక్షకుల హృదయాలను ఆకట్టుకున్న విషయం అందరికీ తెలిసిందే

# స్టన్నింగ్..కీర్తి 'రివాల్వర్ రీటా' ట్రైలర్




**వేద న్యూస్, డెస్క్:**

విభిన్న పాత్రలతో దూసుకుపోతున్న అగ్ర కథానాయిక కీర్తి సురేశ్ నటిస్తున్న తాజా చిత్రం 'రివాల్వర్ రీటా'. ఈ సినిమాకు కె. చంద్రు దర్శకత్వం వహిస్తుండగా.. సీనియర్ నటి రాధికా శరత్ కుమార్ ఈ చిత్రంలో కీలక పాత్రలో నటిస్తుంది. ఇప్పటికే షూటింగ్ పూర్తి చేసుకున్న ఈ చిత్రం నవంబర్ 28న ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. ఈ సందర్భంగా మూవీ నుంచి ట్రైలర్‌ను విడుదల చేశారు మేకర్స్. కీర్తి సురేశ్ ఈ సినిమాలో 'రీటా' అనే సామాన్య మధ్యతరగతి యువతి పాత్రలో కనిపించనుంది. అనూహ్య పరిస్థితుల కారణంగా ఆమె తుపాకీ (రివాల్వర్) పట్టుకోవాల్సి వస్తుంది. ఆ తర్వాత ఆమె ఎలాంటి సాహసాలు, సవాళ్లు ఎదుర్కొంది అనేది ప్రధాన కథాంశం. ఇది కామెడీ అంశాలతో కూడిన పక్కా యాక్షన్ థ్రిల్లర్ చిత్రంగా రాబోతుంది.